www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | శుక్రవారం,అక్టోబర్9, 2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:194 | పేజీలు: 8 | వెల: రూ.5/-

తెలంగాణ ఓటర్ల జాబితా

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా, తుది జాబితాలో చేర్చేందుకు 71.23 లక్షల మందిని అర్హులుగా గుర్తించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. అక్టోబర్ 7వ తేదీ నాటికి నోటీసులపై విచారణ పూర్తి చేసి, వీరి పేర్లు చేర్చేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు.ఓటర్ల జాబితాలోని రికార్డులలో వ్యత్యాసాలు, ఇతర సాంకేతిక కారణాల రీత్యా మొత్తం 92.88 లక్షల నోటీసులు జారీ చేయగా, అందులో 91.92 లక్షల నోటీసులను ఓటర్లకు అందజేశారు. అక్టోబర్ 7వ తేదీతో క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసింది. ఈ అభ్యంతరాలను నవంబర్ 5వ తేదీలోగా పరిష్కరించి, నవంబర్ 9న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. వీరిలో 73.39 లక్షల మందిని మరణించిన, చిరునామా మారిన లేదా నకిలీ ఓటర్లుగా గుర్తించారు.

సీఈసీ పదవి నుంచి జ్ఞానేశ్ కుమార్

తప్పుకోవాలి

- ఇష్టమున్నట్లు తనిఖీలు చేసుడూ బంద్
- రూ. 10వేలలోపు పన్ను బకాయిలకు నోటీసులుండవ్
- జీఎస్టీ అధికారులకు అరెస్ట్ అధికారం కట్

ఢిల్లీలో ఇండియా కూటమి నిరసనలో పాల్గొన్న సీఎం రేవంత్

హైదరాబాద్, అక్టోబర్8సామాన్యుడి అస్త్రం



ఓటమి భయంతోనే బీజేపీ దేశంలోని పేదల ఓటు హ క్కును హరించాలని కుట్ర చేస్తోందని తెలంగాణ ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. పేదలు, దళితులు, గిరిజనులు, ఓబీసీలు, మైనారిటీలు బీజేపీకి వ్యతిరేకంగా మారడంతో ఆ పార్టీ భయ పడుతోందని, అందుకే వారి ఓట్లను దొంగిలించాలని చూ స్తోందని ఆయన ధ్వజమెత్తారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఇండియా కూటమి చేపట్టిన నిరసనలో రేవ ంత్ రెడ్డి వరుసగా రెండో రోజు పాల్గొన్నారు. గురువారం రాజ్‌ఘాట్ వద్ద లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇ తర ఇండియా కూటమి నేతలతో కలిసి ఆయన ధర్నాలో కూర్చున్నారు.ఈ సందర్భంగా సీఎం కార్యాలయం వి డుదల చేసిన ప్రకటనలో రేవంత్ రెడ్డి బీజేపీపై తీవ్ర స్థా యిలో విరుచుకుపడ్డారు. “మతం, కులం, ప్రాంతం, భాష పేరుతో భారతీయులను విభజించడానికి బీజేపీ ప్ర యత్నించింది. ప్రతిపక్షాలను బలహీనపరిచేందుకు, స ంస్థలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ఏజెన్సీలను దు ర్వినియోగం చేసింది. ఇప్పుడు ఓటమి ఖాయమని తే లడంతో ఓటు హక్కు ఉన్నవారు, ఓటు చోరీకి గురైన వా రు అంటూ దేశాన్ని రెండు వర్గాలుగా విభజిస్తోంది” అని ఆయన పేర్కొన్నారు.సుమారు 13 కోట్ల మంది పౌరుల ఓ ట్లను తొలగిస్తే, అది ప్రపంచంలోనే అతిపెద్ద ఓటు హక్కు హరణ ప్రక్రియ అవుతుందని రేవంత్ రెడ్డి ఆందోళన వ్య క్తం చేశారు. “1952 నుంచి జరిగిన ప్రతి ఎన్నికలో ఓ టర్ల సంఖ్య పెరిగింది. కానీ ఇప్పుడు, రాబోయే ఎన్నికల్లో దేశంలో మొత్తం ఓటర్ల సంఖ్య తగ్గే విచిత్రమైన పరిస్థితిని సృష్టిస్తున్నారు. అయితే, దీనికి భారత ప్రజలు అంగీకరించరు,” అని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్రాభివృద్ధిపై కీలక

వినతులు

- ప్రధాని నరేంద్ర మోదీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ
- గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై కీలక ప్రతిపాదన

2027 గోదావరి పుష్కరాలకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి

- రాష్ట్రంలో వర్షాభావం, వ్యవసాయ సంక్షోభంపై ప్రధానికి వివరణ
- విశాఖ మెట్రో, అమరావతి ఓఆర్ఆర్‌కు సహకారం కోరిన సీఎం

అమరావతి, సామాన్యుడి అస్త్రం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ఢిల్లీలో ప్రధానమంత్రి న రేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులు, అభివృద్ధి అంశాలపై ప్రధానితో చర్చించారు. గోదావరి-కా వేరి నదుల అనుసంధానంతో దక్షిణాది రాష్ట్రాల నీటి కష్టాలు తీరతాయని, ఈ బృహత్తర ప్రాజెక్టుపై కేంద్రం దృష్టి సా రించాలని చంద్రబాబు కీలక ప్రతిపాదన చేశారు.ప్రధానితో జరిగిన చర్చల్లో భా గంగా, గోదావరి-కావేరి నదుల అన ుసంధానం పూర్తయితే ఆంధ్రప్రదేశ్, త ెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రా ష్ట్రాలు సస్యశ్యామలమవుతాయని సీఎం వివరించారు. గతంలో ఎన్డీఏ హ యాంలోనే రహదారుల నెట్వర్క్, పవర్ గ్రిడ్ వంటివి సాధ్యమయ్యాయని, అదే స్ఫూర్తితో నదుల అనుసంధానం ద్వారా దేశంలో “వాటర్ గ్రిడ్” ఏర్పాటు చేయాలని సూచించారు. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందని, ఈ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అం దించాలని ప్రధానిని కోరారు.

దసరాకు ఏపీఎస్ఆర్టీసీ 5,261

ప్రత్యేక బస్సులు

- దసరా పండుగకు ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు
- రాష్ట్రవ్యాప్తంగా 5,261 సర్వీసుల ఏర్పాటు
- హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాలకు భారీగా బస్సులు
- ప్రత్యేక బస్సుల్లో అదనపు ఛార్జీలు లేవని స్పష్టం
- అక్టోబర్ 16 నుంచి 25 వరకు కొనసాగనున్న సర్వీసులు

అమరావతి, (సామాన్యుడి అస్త్రం

దసరా పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) భారీ ఏర్పాట్లు చేస్తోంది. పండుగ సీజన్‌లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగున ఉన్న హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాల నుంచి మొత్తం 5,261 ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నట్లు ప్రకటించింది. ప్రయాణికులకు ఊరటనిస్తూ, ఈ ప్రత్యేక బస్సుల్లో ఎటువంటి అదనపు ఛార్జీలు లేకుండా సాధారణ ఛార్జీలనే వసూలు చేయనున్నట్లు స్పష్టం చేసింది.

హైదరాబాద్‌లో

మాయాజాలం

- చనిపోయిన భర్త నుంచి దరఖాస్తు.. బతికున్న భార్య ఓటు గల్లంతు!
- ముషీరాబాద్ నియోజకవర్గంలో వెలుగులోకి ఘటన



హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం

హైదరాబాద్‌లో ఓటర్ల జాబితా సవ రణ ప్రక్రియలో విస్తుపోయే వాస్తవా లు బయటపడుతున్నాయి. ఏకంగా 24 ఏళ్ల క్రితం చనిపోయిన ఓ వ్యక్తి, బతికున్న తన భార్య ఓటును తొల గించాలంటూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడం కలకలం రేపుతోంది.

రీల్స్ మోజులో

రేసింగ్

- హైదరాబాద్‌లో ముగ్గురు యువకులకు బేడీలు
- హైదరాబాద్ ఫ్లైఓవర్‌పై ప్రమాదకర బైక్ స్టంట్లు



హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం

హైదరాబాద్ నగరంలో ప్రమాదకరం గా బైక్ స్టంట్లు చేస్తూ, ఆ వీడియోల ను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ముగ్గురు యువకులను పోలీసులు అ రెస్ట్ చేశారు. ఫ్లైఓవర్లపై అతివేగంగా ప్రయాణిస్తూ, నెంబర్ ప్లేట్లు లేకుండా విన్యాసాలు చేస్తూ వీరు ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు.

జూనియర్ ఎన్టీఆర్ అభిమానులపై సీపీ సజ్జనార్ ఆగ్రహం

- తన ఫొటోను మార్ఫ్ చేశారంటూ ఎన్టీఆర్ ఫ్యాన్స్‌పై సజ్జనార్ అసంతృప్తి
- సోషల్ మీడియాలో వైరల్ అయిన ఫొటో ఏఐ సృష్టించిన ఫేక్ అని స్పష్టీకరణ
- ఈ విషయాన్ని గమనించాలంటూ నటుడు ఎన్టీఆర్‌ను ట్యాగ్ చేసిన వైనం

హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం



జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల తీరుపై పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ అ ంతృప్తి వ్యక్తం చేశారు. తన ఫొటోను మా ర్ఫింగ్ చేసి, ఒక ఫేక్ చిత్రాన్ని సోషల్ మీ డియాలో ప్రచారం చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ విషయాన్ని నేరుగా నటుడు జూనియర్ ఎన్టీఆర్ దృ ష్టికి తీసుకెళ్తూ ఆయన అధికారిక ‘ఎక్స్’ ఖాతాను ట్యాగ్ చేయడం గ మనార్హం.ఇటీవల ‘చుట్టమల్లే’ పాట వివా దానికి సంబంధించి ఒక వ్యక్తిని అరెస్ట్ చే సినట్లు ‘సౌత్ డిజిటల్ మీడియా’ అనే ఎ క్స్ ఖాతాలో ఒక పోస్ట్ ప్రత్యక్షమైంది.

తెలంగాణలో మండుతున్న

ఎండలు

పలుచోట్ల 37 డిగ్రీల ఉష్ణోగ్రత

హైదరాబాద్(సామాన్యుడి అస్త్రం



తెలంగాణలో ఎండల తీవ్రత మళ్లీ పెరుగు తోంది. నైరుతి రుతు పవనాల నిష్క్రమ ణ ప్రక్రియ ప్రారంభం కావడంతో రాష్ట్రవ్యా ప్తంగా ఉష్ణోగ్రతలు గ ణనీయంగా పెరిగాయి. పగటిపూట ఎండ ప్రతాపం, రాత్రివేళల్లో ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

నాపై పోటీ చేసి గెలువు

కేటీఆర్‌కు దానం నాగేందర్ సవాల్

హైదరాబాదసామాన్యుడి అస్త్రం



ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికల నేపథ్యం లో తెలంగాణ రాజకీ య వాతావరణం ఒక్క సారిగా వేడెక్కింది. బీఆ ర్ఎస్ వర్కింగ్ ప్రె సిడెంట్ కేటీఆ ర్‌కు కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ బహి రంగ సవాల్ విసిరారు. ఖైరతాబాద్‌లో తనపై పోటీ చేసి గెలవాలని, ఈ పోరులో తాడోపేడో తేల్చుకుందా మని ఆయన వ్యాఖ్యానించారు.

బెంగాల్, బీహార్ తర్వాత తెలంగాణను

టార్గెట్ చేస్తున్నారు

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

- మోదీ ప్రభుత్వంపై పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తీవ్ర ఆరోపణలు
- బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై 92 లక్షల ఓట్లు తొలగించాయని వ్యాఖ్య
- ప్రజాస్వామ్యాన్ని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం



హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం

తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ కు మ్మక్కై ఏకంగా 92 లక్షల ఓట్లను తొలగించాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరో పణలు చేశారు. కేంద్రంలో అది కారంలో ఉండటానికి మోదీ ప్రభు త్వం కుట్రలు పన్నుతోందని, ప్రజలు ఇప్పటికైనా మేల్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. లోక్‌భవన్ వద్ద మీ డియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ప్ర జాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మ హేశ్ గౌడ్ మండిపడ్డారు. దేశ వ్యాప్తంగా యథేచ్ఛగా ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. “బీ హార్, పశ్చిమ బెంగాల్ తర్వాత ఇ ప్పుడు బీజేపీ ప్రభుత్వం తెలం గాణను టార్గెట్ చేసింది.

హైదరాబాద్ మింట్‌కు

సింహాచలం అప్పన్న వెండి

- రూ.23 కోట్ల విలువైన ఆభరణాలపై కీలక నిర్ణయం!
- సింహాచలం నుంచి హైదరాబాద్‌కు 1182 కిలోల వెండి తరలింపు

హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం



సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారికి భక్తులు కానుకగా సమ ర్పించిన భారీ పరిమాణంలోని వెండిని కరిగించి, ఇటుకలుగా మార్చేందుకు దేవస్థానం అధికారులు హైదరాబాద్‌కు తరలించారు. 2019 నుంచి ఇప్ప టివరకు భక్తుల నుంచి అందిన 1,1 82.846 కిలోల వెండిని ఈ ప్రక్రియ కో సం పంపారు. దీని ప్రస్తుత మార్కెట్ వి లువ సుమారు రూ.23 కోట్లు ఉం డవచ్చని అధికారులు అంచనా వేస్తు న్నారు.ఆలయంలోని ఇనుప పెట్టెల్లో భ ద్రపరిచిన ఈ వెండికి ఆలయ అది కారులు సీల్ వేశారు. అనంతరం భారీ భద్రత నడుమ ప్రత్యేక వ్యాన్‌లో హై దరాబాద్‌లోని ప్రభుత్వ మింట్‌కు తర లించారు.

సీఈసీ పదవి నుంచి జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాలి

మొదటి పేజీ తరువాయి

ఓటమి భయంతోనే బీజేపీ దేశంలోని పేదల ఓటు హక్కును హరించాలని కుట్ర చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. పేదలు, దళితులు, గిరిజనులు, ఓబీసీలు, మైనారిటీలు బీజేపీకి వ్యతిరేకంగా మారడంతో ఆ పార్టీ భయపడుతోందని, అందుకే వారి ఓట్లను దొంగిలించాలని చూస్తోందని ఆయన ధ్వజమెత్తారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఇండియా కూటమి చేపట్టిన నిరసనలో రేవంత్ రెడ్డి వరుసగా రెండో రోజు పాల్గొన్నారు. గురువారం రాజ్‌ఘాట్ వద్ద లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇతర ఇండియా కూటమి నేతలతో కలిసి ఆయన ధర్నాలో కూర్చున్నారు. ఈ సందర్భంగా సీఎం కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో రేవంత్ రెడ్డి బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. “మతం, కులం, ప్రాంతం, భాష



పేరుతో భారతీయులను విభజించడానికి బీజేపీ ప్రయత్నించింది. ప్రతిపక్షాలను బలహీనపరిచేందుకు, సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేసింది. ఇప్పుడు ఓటమి భాయమని తేలడంతో ఓటు హక్కు ఉన్నవారు, ఓటు చోరీకి గురైన వారు అంటూ దేశాన్ని రెండు వర్గాలుగా విభజిస్తోంది” అని ఆయన పేర్కొన్నారు.సుమారు 13 కోట్ల మంది పౌరుల ఓట్లను తొలగిస్తే, అది ప్రపంచంలోనే అతిపెద్ద ఓటు హక్కు హరణ ప్రక్రియ అవుతుందని రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. “1952 నుంచి జరిగిన ప్రతి ఎన్నికలో ఓటర్ల సంఖ్య పెరిగింది. కానీ ఇప్పుడు, రాబోయే ఎన్నికల్లో దేశంలో మొత్తం ఓటర్ల సంఖ్య తగ్గే విచిత్రమైన పరిస్థితిని సృష్టిస్తున్నారు. అయితే, దీనికి భారత ప్రజలు అంగీకరించరు,” అని ఆయన స్పష్టం చేశారు.ఈ పోరాటం కేవలం కాంగ్రెస్ లేదా ఇండియా కూటమిది మాత్రమే కాదని, దేశ భవిష్యత్తుకు సంబంధించినదని ఆయన అన్నారు. బ్రిటిష్ వారి ‘విభజించు-పాలించు’ ఎత్తుగడలతో ప్రధాని మోదీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఆరోపించారు. “ఈ రోజు ప్రజల ఓట్లను చట్టవిరుద్ధంగా లాక్కుంటే, రేపు వారి రిజర్వేషన్లు, ప్రాథమిక హక్కులను కూడా లాక్కుంటారు. బీజేపీ వెంటనే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, ప్రతి పౌరుడి ఓటు హక్కును పునరుద్ధరించాలి. లేదంటే ఆ పార్టీ భారత రాజకీయ చరిత్రలో చెత్తబుట్టలో కలిసిపోతుంది,” అని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

రాష్ట్రాభివృద్ధిపై కీలక వినతులు

మొదటి పేజీ తరువాయి

2027లో జరగనున్న గోదావరి పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందని, ఈ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించాలని ప్రధానిని కోరారు.రాష్ట్రంలో నెలకొన్న వ్యవసాయ, ఆర్థిక పరిస్థితులను కూడా చంద్రబాబు ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో 53 శాతం లోటు వర్షపాతం నమోదైందని, ఇది వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపిందని తెలిపారు. కరవు నష్టాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. అలాగే, మదనపల్లెలో ప్రారంభించిన గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్



ఏర్పాటు వంటి కార్యక్రమాల గురించి తెలిపారు.రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర సహకారం అందించాలని సీఎం కోరారు. ముఖ్యంగా, రాజధాని అమరావతిలో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం, విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టును మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. 2047 నాటికి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టే “స్వర్ణాంధ్ర – 2047” విజన్ గురించి కూడా ప్రధానికి వివరించారు. అంతకుముందు, ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 ఏళ్ల పాలనా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నందుకు మోదీకి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణ, నిబద్ధత, దూరదృష్టితో దేశాన్ని ప్రపంచ శక్తిగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు.

దసరాకు ఏపీఎస్ఆర్టీసీ 5,261 ప్రత్యేక బస్సులు..

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రత్యేక సర్వీసులు అక్టోబర్ 16 నుంచి 25వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయి. పండుగకు ముందు, అనగా అక్టోబర్ 16 నుంచి 19 వరకు 3,207 బస్సులను, పండుగ అనంతరం తిరుగు ప్రయాణాల కోసం అక్టోబర్ 20 నుంచి 25 వరకు 2,054 సర్వీసులను నడపనున్నారు. ప్రధానంగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాల నుంచి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం పెద్ద సంఖ్యలో బస్సులను కేటాయించారు.అత్యధికంగా హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు 1,186 బస్సులు నడుపుతుండగా, విజయవాడకు 1,053, బెంగళూరుకు 475, విశాఖపట్నానికి 440 బస్సులు కేటాయించారు. అలాగే రాజమండ్రికి 347, తిరుపతికి 247, చెన్నైకి 153 సర్వీసులు నడపనున్నారు. జిల్లాల వారీగా పరిశీలిస్తే, ఎన్టీఆర్ జిల్లా నుంచి అత్యధికంగా 804 ప్రత్యేక సర్వీసులు నడపనుండటం గమనార్హం.ఈ ఏడాది దసరా ఉత్సవాలు అక్టోబర్ 11న ప్రారంభం కానుండగా, 20న విజయదశమి పర్వదినం జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ముందుగానే తమ ప్రయాణాలను ప్రణాళిక చేసుకోవాలని, ఆర్టీసీ కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

హైదరాబాద్ మింట్‌కు సింహాచలం అప్పన్న వెండి.

మొదటి పేజీ తరువాయి

తాపడం పనుల కోసం 500 కిలోల వెండి కోరిన శ్రీకాళహస్తి ఆలయం

హైదరాబాద్ ప్రభుత్వ మింట్‌లో ఇటుకలుగా మార్చే ప్రక్రియ

ఈ వ్యాన్‌తో పాటు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో), డిప్యూటీ ఈవో, ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది ప్రత్యేక వాహనాల్లో వెళ్లారు. హైదరాబాద్ మింట్‌లో ఈ వెండిని కరిగించి, దాని నాణ్యతను, కచ్చితమైన విలువను నిర్ధారిస్తారు. ఆ తర్వాత, ఆ విలువకు సమానమైన బంగారాన్ని కొనుగోలు చేసి, సింహాచలం దేవస్థానం పేరు మీద గోల్డ్ బాండ్ల రూపంలో డిపాజిట్ చేయాలన్నది అధికారుల ప్రాథమిక ప్రణాళిక.ఇదిలా ఉంటే.. ఈ వెండిపై తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి దేవస్థానం ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. శ్రీకాళహస్తి ఆలయంలో వెండి తాపడం పనుల కోసం సుమారు 500 కిలోల వెండి



అవసరమని, దానిని సింహాచలం నుంచి కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఎంఎంటీసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థ ద్వారా విలువ కట్టించి, నేరుగా శ్రీకాళహస్తి ఆలయానికి విక్రయించే ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది.అయితే, శ్రీకాళహస్తికి విక్రయించే అంశంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతానికి వెండిని కరిగించి, దాని విలువను నిర్ధారించేందుకే హైదరాబాద్‌కు తరలించారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాతే, వెండిని గోల్డ్ బాండ్లుగా మార్చాలా? లేక శ్రీకాళహస్తికి విక్రయించాలా? అనే దానిపై దేవదాయ శాఖ తుది నిర్ణయం తీసుకోనుంది. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో భక్తులు సమర్పించే బంగారం, వెండిని ఈ విధంగా కరిగించి డిపాజిట్లుగా మార్చడం సాధారణంగా జరిగే ప్రక్రియే.

హైదరాబాద్‌లో మాయాజాలం..

మొదటి పేజీ తరువాయి

గోషామహల్, కార్వాన్ సహా పలు నియోజకవర్గాల్లో బోగస్ ఫారాలపై ఆరోపణలు

అక్రమాలపై క్షేత్రస్థాయి విచారణకు దిగిన ఎన్నికల సంఘం అధికారులు

ముషీరాబాద్ నియోజకవర్గం భోలక్‌పూర్‌కు చెందిన బిల్కిస్ సుల్తానా మూడు దశాబ్దాలుగా ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఆమె భర్త మహ్మద్ రఫీఖుద్దీన్ 2002లో మరణించారు. అయితే, ఇటీవల ఓటర్ల జాబితా సవరణలో భాగంగా, 24 ఏళ్ల క్రితం చనిపోయిన రఫీఖుద్దీన్ పేరుతో ఆన్‌లైన్‌లో ఫారం-7 దరఖాస్తు దాఖలైంది. తన భార్య బిల్కిస్ సుల్తానా చనిపోయిందని, ఆమె పేరును జాబితా నుంచి తొలగించాలని ఆ దరఖాస్తులో పేర్కొన్నారు. ఈ బోగస్ దరఖాస్తు ఆధారంగా అధికారులు ఆమె ఓటును తొలగించారు. విషయం తెలుసుకున్న బాధితురాలు, తిరిగి ఓటు హక్కు కోసం ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చింది.ఇది ఒక్కటే కాదు, ఇదే ముషీరాబాద్ నియోజకవర్గంలో కొన్ని రోజుల క్రితం 31 ఓట్లను తొలగించాలని ఓ బూత్ లెవల్ ఏజెంట్ (బీఎల్ఏ) బాలచందర్ నకిలీ ఫారం-7 పత్రాలు సమర్పించడం వివాదాస్పదమైంది. దీనిపై ఎన్నికల సంఘం ఆదేశాలతో అధికారులు విచారణ జరిపి, బాలచందర్‌పై చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.ముషీరాబాద్‌తో పాటు గోషామహల్, బహదూర్‌పుర, అంబర్‌పేట, కార్వాన్, చాంద్రాయణగుట్ట వంటి నియోజకవర్గాల్లోనూ ఇలాంటి బోగస్ ఫారం-7లు పెద్ద ఎత్తున దాఖలైనట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొందరు వ్యక్తులు బీఎల్ఓలపై ఒత్తిడి తెచ్చి, బెదిరించి మరీ ఫారాలను ఆమోదింపజేసే ప్రయత్నం చేస్తున్నట్లు ఉన్నతాధికారుల దృష్టికి వచ్చింది.ఈ అక్రమాలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మరణించిన వ్యక్తుల కుటుంబ సభ్యులు మరణ ధ్రువీకరణ పత్రంతో దరఖాస్తు చేస్తేనే మాన్యువల్‌గా తీసుకోవాలని, ఆన్‌లైన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాకే నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఇటీవల రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డి సైతం ముషీరాబాద్‌లో పర్యటించి, డెత్ సర్టిఫికెట్ లేకుండా ఫారం-7 స్వీకరించిన బీఎల్ఓపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బోగస్ దరఖాస్తుల వెనుక ఎవరున్నారనే దానిపై అధికారులు సమగ్ర విచారణకు ఆదేశించారు.

జూనియర్ ఎన్టీఆర్ అభిమానులపై సీపీ సజ్జనార్ ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

నిజనిజాలు తెలుసుకోకుండా కంటెంట్‌ను ఫార్వర్డ్ చేయవద్దని నెటిజన్లకు విజ్ఞప్తి

చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

దీనికి జత చేసిన ఫొటోలో, ఒక వ్యక్తికి ముసుగు వేసి ఉండగా, ఆయన పక్కన పోలీసులు, కొందరు ఎన్టీఆర్ అభిమానులు ఉన్నట్లు కనిపించింది. ఈ ఫొటోలో కమిషనర్ సజ్జనార్ చిత్రం కూడా ఉంది. ఇది కొద్దిసేపట్లోనే వైరల్ కావడంతో సజ్జనార్ స్పందించారు.వైరల్ అవుతున్న ఆ ఫొటో నిజమైనది కాదని, అది పూర్తిగా ఏఐతో సృష్టించిన డీప్‌ఫేక్ చిత్రమని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి ఫేక్ కంటెంట్‌ను చూసి మోసపోవద్దని, వాస్తవాలను నిర్ధారించుకోకుండా ఫార్వర్డ్ చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్‌లో కనిపించే ప్రతీదాన్ని గుడ్డిగా నమ్మవద్దని సూచించారు.ఈ ఫేక్ ఫొటోను కొందరు ఎన్టీఆర్ అభిమానులే ప్రచారంలోకి తెచ్చినట్లు గుర్తించిన సజ్జనార్.. “మీ అభిమానుల్లో కొందరు నా ఫొటోను ఈ విధంగా దుర్వినియోగం చేస్తున్న అంశాన్ని దయచేసి గమనించండి” అంటూ జూనియర్ ఎన్టీఆర్‌ను ట్యాగ్ చేస్తూ కోరారు. సైబర్ నేరాలు, డీప్‌ఫేక్‌లపై నిరంతరం ప్రజలను అప్రమత్తం చేసే సజ్జనార్ స్వయంగా ఇలాంటి ఫేక్ ప్రచారానికి గురికావడం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. ఏఐని ఆయుధంగా వాడుతూ తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

నాపై పోటీ చేసి గెలువు



మొదటి పేజీ తరువాయి

ఖైరతాబాద్ బరిలో దిగాలని కేటీఆర్‌కు దానం నాగేందర్ సవాల్

ఉప ఎన్నిక తమ ప్రభుత్వ పాలనకు రెఫరెండం అని వ్యాఖ్య

ఇండియా కూటమి ‘సేవ్ డెమోక్రసీ’ ర్యాలీలో కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్‌లో ఇండియా కూటమి చేపట్టిన ‘సేవ్ డెమోక్రసీ’ ర్యాలీలో దానం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉప ఎన్నికకు తాను పూర్తిగా సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. ‘దానం నాగేందర్ అంటేనే ఒక బ్రాండ్’ అని ధీమా వ్యక్తం చేసిన ఆయన, ఈ ఉప ఎన్నిక తమ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ఒక రెఫరెండంగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ విధానానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలపైనా దానం స్పందించారు. ప్రజల ఓటు హక్కును కాలరాసే అధికారం ఎవరికీ లేదని, ఆ అధికారం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు. ఈ నిరసనలకు రాహుల్ గాంధీతో పాటు ఇండీ కూటమి నేతలు, యువత మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్, ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి సికింద్రాబాద్ నుంచి లోక్‌సభకు పోటీ చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఆయనపై అనర్హత వేటు పడటంతో ఈ స్థానం ఖాళీ అయింది. ఈ నేపథ్యంలోనే జరగనున్న ఉప ఎన్నికలో విజయం సాధించి తీరుతామని దానం ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణలో మండుతున్న ఎండలు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో మళ్లీ పెరిగిన ఎండల తీవ్రత

ఆదిలాబాద్‌లో గరిష్ఠంగా 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

రాష్ట్రం నుంచి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రారంభం

గురువారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో గరిష్ఠంగా 37 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డు కాగా, భద్రాచలం, మహబూబ్‌నగర్‌లలో 36.2 డిగ్రీలు, హైదరాబాద్‌లో 35 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. రుతుపవనాల నిష్క్రమణ ప్రభావం వల్లే వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకున్నాయని అధికారులు స్పష్టం చేశారు.రాష్ట్రం నుంచి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. గురువారం ఉత్తర, మధ్య తెలంగాణ ప్రాంతాల నుంచి రుతుపవనాలు వెనుదిరిగాయని, శుక్రవారం నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఇవి పూర్తిగా నిష్క్రమిస్తాయని అధికారులు వివరించారు. దీని ప్రభావంతో రానున్న కొద్దిరోజుల పాటు ఎండల తీవ్రత కొనసాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.




సర్కారీ భూమికి నిర్మాణ అనుమతులా? ఏసీపీ పాత్రపై

అనుమానాలు!

40 ఏళ్ల భూ వివాదం.. '69/1'ను '224'గా చూపి అనుమతులెలా?

- బిల్డర్లతో కుమ్మక్కయ్యారా?.. మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులపై తీవ్ర అనుమానాలు
- నాటి లేఅవుట్ రద్దు చరిత్రను పక్కనపెట్టి అనుమతులిచ్చిందెవరు?
- క్షేత్రస్థాయి తనిఖీ నివేదికలేవి?.. ఏసీపీ పాత్రపై విచారణకు డిమాండ్



సామాన్యుడి అస్త్రం / మియాపూర్ :

హైదరాబాద్ మహానగరంలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ముఖ్యంగా ఐటీ కారిడార్‌కు చేరువలోని మియాపూర్, మదీనాగూడ ప్రాంతాల్లో స్థలాలకు భారీగా డిమాండ్ పెరిగింది. గజం భూమి కూడా లక్షల్లో పలుకుతున్న నేపథ్యంలో వివాదాస్పద స్థలాలపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను పడుతోంది. ఇదే అదనుగా కొందరు నిర్మాణదారులు పాత భూ వివాదాలను పక్కనపెట్టి నిర్మాణాలకు తెరలేపుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే వీటిని అడ్డుకోవాల్సిన మున్సిపల్ పట్టణ ప్రణాళిక విభాగమే అనుమతులకు మార్గం సుగమం చేస్తోందా? క్షేత్రస్థాయిలో భూమి హద్దులను నిర్ధారించాల్సిన అధికారులు బిల్డర్లతో కుమ్మక్కవుతున్నారా? మియాపూర్ సర్వే నంబర్ 69/1 వివాదంలో ఇప్పుడు ఈ అనుమానాలే ప్రధానంగా తెరపైకి వస్తున్నాయి.


నాలుగు దశాబ్దాల వివాదం.. కొత్తగా అనుమతులెలా?

మియాపూర్ సర్వే నంబర్ 69/1 భూ వివాదం ఇప్పటిది కాదు. సుమారు నాలుగు దశాబ్దాలుగా వివిధ న్యాయస్థానాల్లో కేసులు, రెవెన్యూ రికార్డులు, సర్వే హద్దులపై వివాదాలు కొనసాగుతున్నాయి. మదీనాగూడ సర్వే నంబర్ 224లోని పాత లేఅవుట్‌కు సంబంధించి 1981 జనవరి 15న ముసాయిదా అనుమతి, 1983 జూన్ 13న రద్దు జరిగినట్లు కోర్టు రికార్డుల్లో ప్రస్తావన ఉంది. దీనికి సంబంధించిన హుడా లేఖ నంబర్ 1061/వీూ2/ఎ/2004 కూడా పరిశీలనకు కీలకంగా మారింది. అప్పట్లోనే లేఅవుట్ అనుమతులపై సందేహాలు తలెత్తినప్పుడు, ఇప్పుడు అదే ప్రాంతంలో నిర్మాణాలకు కొత్త అనుమతులు ఎలా వచ్చాయి. ఈ నిర్మాణం జరిగే స్థలం పై రెవెన్యూ ఇది ముమ్మాటికీ ప్రభుత్వ భూమిగా 22ఏ లో జతపరిచినప్పుడు అనుమతులు ఎలా సాధ్యపడ్డాయి.

ఏసీపీ పరిశీలన ఎక్కడ?.. ఫొటోలేవి?

సామాన్యుడు ఇంటి నిర్మాణానికి అనుమతి కోరితే పత్రాల పరిశీలన నుంచి సాంకేతిక నిబంధనల వరకు ఎన్నో ప్రశ్నలు ఎదురవుతాయి. మరి నాలుగు దశాబ్దాలుగా వివాదంలో ఉన్నట్లు చెబుతున్న భూమికి సంబంధించిన నిర్మాణ అనుమతుల విషయంలో ఆ పరిశీలన ఎలా జరిగింది. దరఖాస్తులో 224 అని పేర్కొంటే సరిపోయిందా. రెవెన్యూ రికార్డులతో స్థల హద్దులను సరిపోల్చారా. అనుమతుల ఫైళ్లలో సంబంధిత ఏసీపీ నమోదు చేసిన పరిశీలన వివరాలేమిటి. స్థల పరిశీలన జరిగితే తీసిన ఫొటోలేవి? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులదే.

ప్లాట్ నంబర్ 32కు 0666/జీహెచ్ఎంసీ/ఐ ఏ/సి21/2025, ప్లాట్ నంబర్లు 30, 31 పార్ట్‌కు 4331/జీహెచ్ఎంసీ/ఎస్ ఎల్ పి/2025-బి పి అనుమతులు జారీ అయ్యాయి. ఈ రెండు ఫైళ్లలో ఏసీపీ



HON'BLE SRI JUSTICE NAGESH BHEEMAPAKA

WRIT PETITION No.27528 of 2024

ORDER:

This writ petition is filed seeking the following relief:

"to issue Writ or Writs Order or Orders more particularly in the nature of mandamus thereby declaring the action of the respondent No.2 in not considering the representations dated 08.07.2024, 06.09.2024 and 18.09.2024 made by the petitioner to furnish the information details if any layout approved/regularised is existing or not in Sy.No.224 of Madinaguda village, Serilingampally Mandal, Ranga Reddy District as illegal, arbitrary and violative of Article 14 of the constitution of India and consequently direct respondent No.2 to consider the representations 08/07/2024 06/09/2024 18/09/2024 made by the petitioner and furnish the detail information if any layout approved layout in Sy.No.224 of Madinaguda village, Serilingampally mandal, Ranga Reddy district.

2. Petitioner sought information regarding a letter issued by HUDA *vide* letter No.1061/MP2/H/2004, dated 28.01.2004, apparently relating to a draft layout approved on 15.01.1981, and subsequently cancelled on 13.06.1983 in Sy.No.224 of Madeenaguda village, Serilingampally Mandal, Ranga Reddy district. He also made representations dated 08.07.2024, 06.09.2024 and

పరిశీలన, సాంకేతిక అధికారుల సిఫార్సులు, తుది ఆమోదం ఎవరి స్థాయిలో జరిగాయో వెల్లడించాలి. ఒకవేళ స్వీయ ధ్రువీకరణ విధానంలో అనుమతులు వచ్చినట్లయితే తదుపరి తనిఖీలు, పత్రాల నిజానిజాల నిర్ధారణకు తీసుకున్న చర్యలను బయటపెట్టాలి.

లంచాల మత్తులోనే అనుమతులా? రెవిన్యూ అధికారుల పాత్ర ఏమిటి

అసలు వివాదం ఇక్కడే మొదలవుతోంది. ఒకవైపు సర్వే నంబర్ 69/1లోని 19 ఎకరాల 14 గుంటల భూమి ప్రభుత్వానికి చెందినదని, 22-ఏ నిషేధిత జాబితాలో ఉందని రెవెన్యూ శాఖ హైకోర్టులో వాదిస్తోంది. మరోవైపు అదే భూమిలో నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపిస్తోంది. కానీ క్షేత్ర స్థాయిలో చర్యలు శూన్యం, గతంలో ఈ మండలంలో పని చేరిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ ల చేతివాటంతో బిల్డర్లకు సహకరిస్తూ ప్రభుత్వ భూములు కట్టబెట్టిన ఆరోపనులున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మున్సిపల్ అనుమతులు జారీ కావడం వెనుక అధికారుల పాత్రపై తీవ్రమైన సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ఏసీపీ ఫైల్లు తెరిస్తేనే అసలు బాగోతం!

కోర్టులో ప్రభుత్వ భూమిగా రెవెన్యూ శాఖ వాదిస్తున్న స్థలంపై నిర్మాణ అనుమతులిచ్చిన వ్యవహారంలో ఏసీపీతోపాటు సంబంధిత అధికారుల పాత్రను తేల్చాల్సిందే. అనుమతుల దరఖాస్తులు, స్థల పరిశీలన ఫొటోలు, సర్వే మ్యాపులు, అధికారుల సిఫార్సులను బహిర్గతం చేయాలి.అంతేకాదు, రెవెన్యూ, సర్వే, మున్సిపల్ శాఖలతో సంయుక్తంగా స్థల హద్దులను నిర్ధారించాలి. అధికారుల కుమ్మక్కు, లంచాల మత్తులో మునిగితేలుతున్న వారిపై ఏసీబీ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.నలభై ఏళ్లుగా వివాదంలో ఉన్న భూమికి నిర్మాణ అనుమతులు ఎలా వచ్చాయన్నది ఇప్పుడు అసలు ప్రశ్న. కాగితాల్లో 224 అని చూపిస్తే సరిపోతుందా, క్షేత్రంలో ఉన్నది 69/1 అయితే బాధ్యత ఎవరిది. అనుమతులిచ్చిన అధికారులు, ముఖ్యంగా సంబంధిత ఏసీపీ ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిందే!



Form-II (Non - Agricultural Lands)

Proforma for Furnishing Details of Properties Under Section 22-A (1) (b) of the Registration Act, 1908 for prohibition

S.No.	Name of the District	Name of the Mandal	Name of the Village/Town	Sy.No. & Sub-Division (If any)	Plot No	Town Sy.No. (If applicable)	House No. (If applicable)	Extent in Sq.Yds (Ac. Gts)	State Government/ Central Government
1	2	3	4	5	6	7	8	9	10
1	Ranga Reddy	Serilingampally	Miyapur	20/A	-	-	-	524898 (108-18)	State Government
2	Ranga Reddy	Serilingampally	Miyapur	20/AA/1	-	-	-	24200 (5-00)	State Government
3	Ranga Reddy	Serilingampally	Miyapur	20/AA	-	-	-	38720 (8-00)	State Government
4	Ranga Reddy	Serilingampally	Miyapur	28/A	-	-	-	1215556 (251-06)	Central Government
5	Ranga Reddy	Serilingampally	Miyapur	28/AA	-	-	-	2178 (0-18)	Custodian - Central Government
6	Ranga Reddy	Serilingampally	Miyapur	28/E	-	-	-	(132-31)	State Government
7	Ranga Reddy	Serilingampally	Miyapur	36	-			2178 (0-18)	Poramboke - State Government
8	Ranga Reddy	Serilingampally	Miyapur	43	-	-	-	17424 (03-24)	Kabarastan - State Government
9	Ranga Reddy	Serilingampally	Miyapur	52/AA	-	-	-	3630 (0-30)	Kabarastan - State Government
10	Ranga Reddy	Serilingampally	Miyapur	69\1	-	-	-	93654 (19-14)	Poramboke - State Government
11	Ranga Reddy	Serilingampally	Miyapur	100/A	-	-	-	1123485 (232-05)	Poramboke - State Government
12	Ranga Reddy	Serilingampally	Miyapur	100/AA	-	-	-	140360 (29.00)	Poramboke - State Government

DC & TAHSILDAR SERILINGAMPALLY | REVENUE DIVISIONAL OFFICER RAJENDRANAGAR DIVISION | ADDL.COLLECTOR (REV.) RANGAREDDY DISTRICT | COLLECTOR RANGAREDDY DISTRICT

ఏసీపీతోపాటు అనుమతుల పరిశీలనలో పాల్గొన్న అధికారులు నిర్మాణదారులకు అనుకూలంగా వ్యవహరించారా, లంచాలకు లొంగి సర్వే వివాదాలను పక్కనపెట్టారా, భూమి విలువ భారీగా పెరిగిన నేపథ్యంలో సొంతప్రయోజనాల కోసమే అనుమతుల ప్రక్రియను ముందుకు నడిపించారన్న అనుమానాలపై విచారణ అవసరం ఉంది. ఈ ఆరోపణల్లో నిజానిజాలు తేలాలంటే అనుమతుల ఫైళ్లతోపాటు సంబంధిత అధికారుల నిర్ణయాలు, పరిశీలన నివేదికలు, ఫైల్ మూవ్‌మెంట్‌ను నిష్పక్షపాతంగా పరిశీలించాల్సిందే.

సర్కిళ్లు మారినా.. బాధ్యత మారిపోతుందా?

గతంలో చందానగర్ సర్కిల్‌గా ఉన్న పరిపాలనా వ్యవస్థలోనూ, ప్రస్తుతం మియాపూర్ సర్కిల్ పరిధిలోనూ ఈ భూమి వివాదానికి సంబంధించిన పాత రికార్డుల పరిశీలన కీలకమే. జీహెచ్ఎంసీ కాలంలో ఇచ్చిన అనుమతులపై ఇప్పుడు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సమగ్ర సమీక్ష చేపట్టాల్సిన అవసరం ఉంది. పరిపాలనా సరిహద్దులు, సర్కిళ్ల పేర్లు మారినంత మాత్రాన గత అనుమతుల బాధ్యత కనుమరుగు కాదు.

షెడ్డుకు చెట్టు అడ్డం.. నరికితే ట్రాన్స్‌ఫార్మర్ పేలుడు!

- విద్యుత్ తీగలపై పడిన కొమ్మలు.. నిజాంపేట్‌లో కలకలం
- షెడ్డు నిర్మాణం కోసం చెట్టు తొలగింపు.. భద్రతా చర్యల్లో నిర్లక్ష్యమని ఆరోపణలు
- భారీ శబ్దంతో ట్రాన్స్‌ఫార్మర్ పేలుడు.. భయాందోళనలో స్థానికులు
- చెట్టు నరికేందుకు అనుమతులున్నాయా?.. నిర్మాణదారుడిపై చర్యలకు డిమాండ్



సామాన్యుడి అస్త్రం / నిజాంపేట్ :

షెడ్డు నిర్మాణానికి చెట్టు అడ్డుగా ఉందని తొలగించే ప్రయత్నం స్థానికులను భయాందోళనకు గురిచేసింది. నిర్మాణ పనుల కోసం చెట్టును నరికే క్రమంలో కొమ్మలు విద్యుత్ తీగలపై పడటంతో సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ భారీ శబ్దంతో పేలినట్లు సమాచారం. నిజాంపేట్‌లో చోటుచేసుకున్న ఈ ఘటనతో ఒక్కసారిగా స్థానికులు ఉలిక్కిపడ్డారు. మంటలు, భారీ శబ్దంతో పరిసర ప్రాంతాల్లో కలకలం రేగింది. అదృష్టవశాత్తూ ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే నిర్మాణ పనుల కోసం చెట్టును తొలగించే సమయంలో కనీస భద్రతా చర్యలు పాటించకపోవడమే ప్రమాదానికి కారణమన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

చెట్టు తొలగింపులో నిర్లక్ష్యమే కారణమా?

షెడ్డు నిర్మాణానికి అడ్డుగా ఉన్న చెట్టును తొలగించేందుకు చేపట్టిన పనుల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. చెట్టుకు సమీపంలోనే విద్యుత్ తీగలు ఉన్నప్పటికీ విద్యుత్ శాఖకు సమాచారం ఇచ్చారా? సరఫరా నిలిపివేసిన తర్వాతే పనులు చేపట్టారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చెట్టు కొమ్మలు విద్యుత్ తీగలపై పడటంతో షార్ట్ సర్క్యూట్ ఏర్పడి ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఘటన కారణంగా కొంతసేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడినట్లు స్థానికులు చెబుతున్నారు.

అనుమతులున్నాయా?..

అధికారుల పర్యవేక్షణ ఏది?

నిర్మాణం కోసం చెట్టును తొలగించాలంటే సంబంధిత శాఖల నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. మరి నిజాంపేట్‌లో చెట్టు తొలగింపునకు సంబంధిత అధికారుల నుంచి అనుమతులు తీసుకున్నారా? విద్యుత్ తీగలకు సమీపంలో పనులు చేపట్టేందుకు ముందుగానే విద్యుత్ శాఖను సంప్రదించారా? అన్నది తేలాల్సి ఉంది. చెట్టు తొలగింపు పనులు ఎవరి పర్యవేక్షణలో జరిగాయన్న అంశంపైనా స్పష్టత రావాల్సి ఉంది.

ప్రాణాలు పోయుంటే బాధ్యులెవరు?

జనావాసాల మధ్య విద్యుత్ తీగలకు సమీపంలో చెట్లు తొలగించేటప్పుడు ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా తీవ్ర ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. ఈ ఘటనలో ప్రాణనష్టం జరగకపోయినా పెద్ద ప్రమాదం తప్పిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ట్రాన్స్‌ఫార్మర్ పేలుడుకు దారితీసిన పరిస్థితులపై విద్యుత్ శాఖ అధికారులు సమగ్ర విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు. చెట్టు తొలగింపునకు అనుమతులు ఉన్నాయో లేదో పరిశీలించడంతోపాటు భద్రతా నిబంధనల ఉల్లంఘనలు రుజువైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన నిర్లక్ష్యాన్ని గుర్తించి చర్యలు తీసుకుంటారా? లేక ఘటనను సాధారణ ప్రమాదంగా పరిగణించి వదిలేస్తారా? అన్నది వేచి చూడాలి.

కుట్రపూరితంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డీ మోహన్ రెడ్డి.

నిజామాబాద్ ప్రతినిధి సామాన్యుడి అస్త్రం :

తనపై కుట్రపూరితంగానే బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని రైస్ మిల్లర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డీమోహన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని రైస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేను ఎక్కడ కూడా లారీలను అడ్డుకోవడం లేదని, ఎప్పటికీ నేను రైతుల పక్షపాతినని స్పష్టం చేశారు. తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్ నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు ఏర్పాటుచేసి నిజాలను నిగ్గు తేల్చాలని మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. దీంట్లో తనపై వస్తున్న ఆరోపణలు నిజమైతే శిరస్సు నరుక్కోవడానికైనా సిద్ధమేనని ఆయన అన్నారు. రైతులకు లాభం జరిగే విధంగా ఎవరైనా ధాన్యం కొనుగోలు చేయవచ్చని సూచించారు. అవినీతి అక్రమాలకు అలవాటుపడ్డ బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కుట్రపూరితంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, దీనిపై గాంధీ చౌక్ లో బహిరంగ చర్చకు సిద్ధమేనని సవాల్ విసిరారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఎప్పటికీ రైతుల వెన్నంటి ఉంటుందని, రైతులు లాభపడేందుకు తమ కృషి ఎల్లవేళలా ఉంటుందన్నారు. రైతులకు ఎక్కడ ధర ఉంటే అక్కడ అమ్ముకునే స్వేచ్ఛ ఉంటుందన్నారు. దీనిని అడ్డుకుంటున్నారనే ఆరోపణలు నిరాధారమైనవని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలకు తీహార్ జైలుకు వెళ్లడం అలవాటేనని, తనపై చేసిన తప్పుడు ఆరోపణల్లోనూ క్రిమినల్ కేసులు నమోదు చేసి మళ్లీ అదే జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున సమగ్ర విచారణ జరపాలని మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మోటూరి దయానంద్ గుప్తా, లాబిశెట్టి శ్రీనివాస్ తో పాటు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.



లాడ్జిల్లో అసాంఘిక కార్యకలాపాలకు తావిస్తే

కఠిన చర్యలు!

చందానగర్‌లో లాడ్జి యజమానులు, మేనేజర్లకు పోలీసుల హెచ్చరిక

- బస చేసే ప్రతి వ్యక్తి గుర్తింపు పత్రాలు పరిశీలించి, వివరాలు నమోదు చేయాల్సిందే
- సీసీ కెమెరాలు నిరంతరం పనిచేయాలి.. అనుమానాస్పద కదలికలపై పోలీసులకు సమాచారమివ్వాలి
- మాదకద్రవ్యాలు, వ్యభిచారం, ఇతర అక్రమ కార్యకలాపాలకు అవకాశం కల్పిస్తే చట్టపరమైన చర్యలు



సామాన్యుడి అస్త్రం / చందానగర్ :

లాడ్జిల ముసుగులో అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం కల్పిస్తే సహించేది లేదని చందానగర్ పోలీసులు హెచ్చరించారు. లాడ్జిల నిర్వహణలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జిల యజమానులు, మేనేజర్లను గురువారం స్టేషన్‌కు పిలిపించి ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. నేరాల నివారణ, లాడ్జిల్లో భద్రత, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. లాడ్జిల నిర్వహణ కేవలం వ్యాపారంగా భావించకుండా ప్రజల భద్రత విషయంలోనూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

గుర్తింపు పత్రాలు లేకుండా గదులివ్వొద్దు!

లాడ్జిల్లో బస చేసే ప్రతి వ్యక్తి గుర్తింపు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని పోలీసులు ఆదేశించారు. వారి పూర్తి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని, వివరాల నమోదులో నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, వారి ప్రవర్తనలో అనుమానం కలిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా మైనర్లకు, అనుమానాస్పద వ్యక్తులకు గదులు కేటాయించరాదని హెచ్చరించారు. లాడ్జిలను నేరాలకు అడ్డాలుగా మార్చేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

సీసీ కెమెరాలు పనిచేయాల్సిందే!

లాడ్జిల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. ప్రవేశ, నిష్క్రమణ మార్గాలతోపాటు ముఖ్యమైన ప్రదేశాలు కెమెరాల పరిధిలో ఉండేలా చూసుకోవాలన్నారు. సీసీ ఫుటేజీని భద్రపరచాలని, నేరాల దర్యాప్తులో అవసరమైనప్పుడు పోలీసులకు సహకరించాలని స్పష్టం చేశారు. కెమెరాలు ఏర్పాటు చేయడంతోనే సరిపెట్టకుండా అవి సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు.

అక్రమాలకు చోటిస్తే చర్యలు తప్పవు!

మాదకద్రవ్యాల వినియోగం, వ్యభిచారం, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు లాడ్జిలను వేదికగా మార్చనివ్వకూడదని పోలీసులు హెచ్చరించారు. లాడ్జి ప్రాంగణంలో అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే నిర్వాహకులు వెంటనే స్పందించాలని తెలిపారు. నేరాల నియంత్రణలో పోలీసులకు సహకరించడం యజమానులు, మేనేజర్ల బాధ్యతని గుర్తుచేశారు. లాడ్జిల నిర్వహణలో నిబంధనల ఉల్లంఘనలు గుర్తిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భద్రతా ప్రమాణాల అమలులో రాజీపడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

కస్తూర్బా బాలికల విద్యాలయంను

ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

నిజామాబాద్ ప్రతినిధి, సామాన్యుడి అస్త్రం :

సిరికొండ మండలం పెద్దవాల్గోట్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల పరిసరాలను, వంట గది, స్టోర్ రూమ్, తరగతి గదులను పరిశీలించారు. పరిసరాలు పిచ్చి మొక్కలతో నిండి అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించి నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినులు విష కీటకాల బారినపడితే ఎవరు బాధ్యులని నిలదీశారు. వెంటనే పరిసరాలను శుభ్రం చేయించాలని, దోమలు వృద్ధి చెందకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సిబ్బంది, విద్యార్థినుల హాజరును ఎఫ్.ఆర్.ఎస్ విధానంలో అమలు చేస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. పలువురు సిబ్బంది అటెండెన్స్ నమోదు వివరాలలో తేడాలు ఉన్నట్లు గమనించిన కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. హాజరులో లోపాలు ఉంటే జీతాలు నిలిపివేస్తామని హెచ్చరించారు. టాయిలెట్లు, ఫ్లోరింగ్ తదితర నిర్మాణాల పనులు ఎందుకు ప్రారంభం కావడం లేదని సంబంధిత ఇంజినీరింగ్ విభాగం అధికారులను ప్రశ్నించారు. కస్తూర్బా విద్యాలయాలలో మౌలిక సదుపాయాల కల్పన పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, తక్షణమే పనులు చేపట్టి నాణ్యతతో జరిగేలా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి, మధ్యాహ్న భోజనం మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. నాసిరకం బియ్యం, సరుకులు కేటాయిస్తే వెంటనే మండల అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. ఆర్.ఓ



ప్లాంట్ నిరుపయోగంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, మరమ్మత్తులు చేయించాలని, వీలుపడని పక్షంలో కొత్త ప్లాంట్ కోసం ప్రతిపాదనలు పంపాలని అన్నారు. పాఠశాల ఆవరణ, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, తాను వారం పది రోజుల తర్వాత మళ్లీ పాఠశాలను సందర్శిస్తానని, ఆలోగా అన్ని లోటుపాట్లను చక్కదిద్దుకోవాలని సూచించారు. సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లను క్రమం తప్పకుండా సందర్శిస్తూ నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించాలని మండల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ రవీందర్, ఎంపీడీఓ ఆరీఫ్ అహ్మద్, ఎంఈఓ రాములు , కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ షేక్ పర్వీన్ తదితరులున్నారు.

హైదరాబాద్‌లో ఇండియా కూటమి 'సేవ్ డెమోక్రసీ' ర్యాలీలో ఉద్రిక్తత.. పలువురు నేతల అరెస్ట్

హైదరాబాద్‌లో ఇండియా కూటమి 'చలో లోక్‌భవన్' ర్యాలీ.
సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్.
లోక్‌భవన్ వద్ద పోలీసుల బారికేడ్లు
పోలీసులతో నేతలకు తీవ్ర వాగ్వాదం
పొన్నం, మహేశ్ గౌడ్ సహా నేతల అరెస్ట్

హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం

'సేవ్ డెమోక్రసీ' పేరుతో ఇండీ కూటమి హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఛలో లోక్‌భవన్' కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి లోక్‌భవన్ వరకు కూటమి నేతలు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.ఈ ర్యాలీలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అజారుద్దీన్, శ్రీధర్‌బాబు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.లోక్‌భవన్ వద్దకు ర్యాలీ చేరుకున్న సమయంలో పోలీసులు భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసి నేతలను ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, కూటమి నేతలకు మధ్య వాగ్వాదం జరిగింది. కొంతసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.దీంతో మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, వేం నరేందర్‌రెడ్డి తదితరులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని డీసీఎంలో తరలించారు.కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై ఇండియా కూటమి అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా 'సేవ్ డెమోక్రసీ' కార్యక్రమాలను నిర్వహిస్తోంది. అక్టోబర్ 2 నుంచి 8 వరకు నిరసనలు చేపట్టాలని కూటమి గతంలో కార్యాచరణ రూపొందించింది.మరోవైపు ఢిల్లీలోనూ ఇండియా కూటమి తదుపరి కార్యాచరణపై దృష్టి పెట్టింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గురువారం ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో కూటమి నేతలకు విందు సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో మరో నిరసన చేపట్టే అవకాశం ఉందని సమాచారం.



రైతులకు బేడీలా?: కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఆగ్రహం



జూరాల నీటి కోసం ఆందోళన చేసిన రైతులపై కేసులు నమోదు
ప్రభుత్వ చర్యపై తీవ్రంగా మండిపడ్డ మాజీ మంత్రి హరీశ్ రావు
ఇది ప్రజా పాలన కాదు, ప్రజా పీడన అంటూ విమర్శలు
రైతులపై కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్
లేదంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక

హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం

పంటలు కాపాడుకునేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేయాలని ఆందోళన చేసిన రైతులపై పోలీసులు కేసులు నమోదు చేశారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా మండిపడ్డారు. ఇది ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని, అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' ఖాతా వేదికగా స్పందించారు."కళ్ల ముందే ఎండుతున్న పంటలకు నీరివ్వమని అడిగిన రైతులపై కేసులు పెట్టడం సిగ్గుచేటు. రేవంత్ రెడ్డి పాలనలో రైతుల చేతులకు బేడీలు వేయడం, పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టడం పరిపాటిగా మారింది" అని హరీశ్ రావు విమర్శించారు. వారి చేతగానితనం వల్ల పంటలకు నీరందకపోతే, కడుపు మండి నిలదీసిన రైతులపై అక్రమ కేసులు బనాయిస్తారా? అని ప్రశ్నించారు. కృష్ణాలో నీటి ప్రవాహాలు ఉన్నప్పుడు నీటిని లిఫ్ట్ చేయకుండా ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించి, ఇప్పుడు రైతులను శిక్షిస్తున్నారని ఆరోపించారు."ఇది ప్రజా పాలన కాదు. ప్రజా పీడన. తప్పు ప్రభుత్వం చేస్తే శిక్ష రైతులు అనుభవించాలా?" అని హరీశ్ రావు నిలదీశారు. రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ.. పోలవరం, జలధారపై కీలక చర్చ



ఢిల్లీ పర్యటనలో బిజీగా గడుపుతున్న చంద్రబాబు
కీలక ప్రాజెక్టుల పురోగతిని సీఆర్ పాటిల్‌కు వివరించిన చంద్రబాబు
అమరజీవి జలధారకు నిధులు ఇవ్వాలని విన్నపం

అమరావతి, సామాన్యుడి అస్త్రం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కాసేపటి క్రితం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని కీలక జల ప్రాజెక్టుల పురోగతిని, నిధుల అవసరాన్ని ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. ముఖ్యంగా పోలవరం, జల్ జీవన్ మిషన్‌కు సంబంధించిన అంశాలపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించారు.రాష్ట్రంలో రూ.30,000 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన 'జల్ జీవన్ మిషన్ – అమరజీవి జలధార' పథకం వివరాలను చంద్రబాబు కేంద్ర మంత్రికి తెలిపారు. రాష్ట్రంలోని 95 లక్షల గ్రామీణ కుటుంబాలకు గాను ఇప్పటికే 62 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని, ఈ కొత్త పథకం ద్వారా మరో 27 లక్షల కుటుంబాలకు నీటి కనెక్షన్లు అందించడమే లక్ష్యమని వివరించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు నిధులను సకాలంలో విడుదల చేయాలని కోరారు.అనంతరం పోలవరం ప్రాజెక్టు పురోగతిపై కూడా ఇరువురు నేతలు సమీక్షించారు. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేయాలనే లక్ష్యంతో పనులు వేగంగా సాగుతున్నాయని చంద్రబాబు తెలిపారు. ప్రాజెక్టుకు నిధుల కొరత లేకుండా కేంద్రం పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు, దక్షిణాది రాష్ట్రాల్లోని ఐదు నదుల అనుసంధానం అంశంపై కూడా చర్చించినట్లు సమాచారం. రెండు రోజుల పర్యటన నిమిత్తం చంద్రబాబు ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు.

అమరావతి ఓఆర్ఆర్, పోలవరం బ్రిడ్జి.. కేంద్రానికి చంద్రబాబు కీలక విజ్ఞప్తులు



ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ
అమరావతి ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి పూర్తి సహకారం అందించాలని వినతి
పోలవరం ప్రాజెక్టు వద్ద ఐకానిక్ వంతెన నిర్మించాలని ప్రతిపాదన
రాష్ట్ర తీరప్రాంత అభివృద్ధికి బీచ్ రోడ్ ప్రాజెక్టుపై దృష్టి సారించాలని విజ్ఞప్తి
ఏపీలోని కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రానికి వినతి పత్రం

అమరావతి, సామాన్యుడి అస్త్రం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు, నిధులు, అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ ఆయన విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ప్రధానంగా, రాజధాని అమరావతి అభివృద్ధికి గుండెకాయ వంటి ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.దాదాపు 189 కిలోమీటర్ల పొడవుతో ప్రతిపాదించిన ఈ ఓఆర్ఆర్, రాజధాని ప్రాంత అభివృద్ధిలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుందని ముఖ్యమంత్రి వివరించారు. అమరావతి, విజయవాడ పరిసర ప్రాంతాల్లో భవిష్యత్తులో పెరిగే రవాణా అవసరాలను తీర్చడంలో ఈ ప్రాజెక్టు అత్యంత కీలకమని ఆయన కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.అదేవిధంగా, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదపడే మరికొన్ని కీలక ప్రాజెక్టులను కూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాష్ట్ర జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టు వద్ద ఎడమ, కుడి గట్లను అనుసంధానిస్తూ ఒక 'ఐకానిక్' వంతెన నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ప్రాజెక్టుకు అనుబంధంగా అవసరమైన రహదారులు, ఇతర వంతెనల నిర్మాణానికి సైతం కేంద్రం తోడ్పాటునందించాలని విన్నవించారు. రాష్ట్ర తీరప్రాంత అభివృద్ధికి, పర్యాటక, పారిశ్రామిక కనెక్టివిటీని పెంచేందుకు బీచ్ రోడ్ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించాలని చంద్రబాబు కోరారు.

పవన్ కల్యాణ్ పేరుతో తప్పుడు ఎక్స్ ఖాతా.. నారా లోకేశ్ పై ఫేక్ పోస్టులు.. వ్యక్తి అరెస్ట్



పవన్ కల్యాణ్ పేరిట నకిలీ ఎక్స్ ఖాతా సృష్టించిన నిందితుడు
హైదరాబాద్‌లో నిందితుడు రాకేశ్ ను అరెస్ట్ చేసిన నల్లపాడు పోలీసులు
టీడీపీ-జనసేన మధ్య విభేదాలు సృష్టించేందుకు కుట్రగా అనుమానం

అమరావతి, సామాన్యుడి అస్త్రం

ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నాడన్న ఆరోపణలపై నల్లపాడు పోలీసులు ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు. గుంటూరు జిల్లా మంగళగిరి సమీపంలోని ఎర్రబాలెంకు చెందిన తీర్థాల నాగ వెంకట దుర్గ రాకేశ్ ను హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకుని, అనంతరం గుంటూరుకు తరలించారు.పోలీసుల కథనం ప్రకారం, నిందితుడు రాకేశ్.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేరుతో ఒక నకిలీ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాను సృష్టించాడు. ఈ ఖాతా ద్వారా నారా లోకేశ్ ప్రతిష్టకు భంగం కలిగించేలా కల్పిత పోస్టులు, వీడియోలను సర్క్యులేట్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అధికార కూటమిలోని తెలుగుదేశం, జనసేన పార్టీల మధ్య విభేదాలు సృష్టించేందుకే ఈ దుష్ప్రచారం చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు.ఈ ఘటనపై ఇప్పటికే కేసు నమోదు కాగా, పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కల్పిత వీడియోల మూలాలు ఎక్కడివి, ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉంది అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలను అరికట్టేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ అరెస్ట్ జరిగింది.

'బిల్డ్ ఏపీ' తమ నినాదమన్న సీఎం చంద్రబాబు.. దేశ ప్రగతిలో ఏపీ కీలకమన్న పీయూష్ గోయల్



'బిల్డ్ ఏపీ' నినాదంతో ముందుకు వెళుతున్నామని స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు
ఢిల్లీలో సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొన్న సీఎం, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్
ఒప్పందాలను వాస్తవ పెట్టుబడులుగా మార్చడమే లక్ష్యమన్న ముఖ్యమంత్రి
ఏపీ అభివృద్ధికి కేంద్రం సంపూర్ణ మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చిన పీయూష్ గోయల్
గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి భారీ సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయని వెల్లడి

అమరావతిసామాన్యుడి అస్త్రం

'బిల్డ్ ఏపీ' నినాదంతో ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి కల్పనలో దేశంలోనే అగ్రగామి గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఢిల్లీ వేదికగా జరిగిన భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) భాగస్వామ్య సదస్సు-2026 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, భవిష్యత్ కార్యాచరణను పారిశ్రామికవేత్తలకు వివరించారు.గత 28 నెలల్లో రాష్ట్రానికి రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించగలిగామని చంద్రబాబు తెలిపారు. కేవలం అవగాహన ఒప్పందాల (ఎంవోయూ)కే పరిమితం కాకుండా, వాటిని వాస్తవ పెట్టుబడులుగా మార్చేందుకు పటిష్ఠమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని చెప్పారు. గూగుల్ 1 గిగావాట్ డేటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న ఎస్క్రో ఖాతాను నవంబరు 12, 13 తేదీల్లో ప్రారంభిస్తామని ప్రకటించారు. పెట్టుబడులకు అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని రద్దు చేశామని, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పరిశ్రమలకు అన్ని అనుమతులు వేగంగా అందిస్తున్నామని తెలిపారు.


వివిధ రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలు

నదుల అనుసంధానం ద్వారా ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నీటి కొరత తీర్చవచ్చని చంద్రబాబు పేర్కొన్నారు. రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా, రాష్ట్రాన్ని సౌత్‌ఈస్ట్ ఏషియాకు గేట్‌వేగా మార్చడమే ధ్యేయమన్నారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 110 గిగావాట్లకు ఒప్పందాలు కుదిరాయని, ప్రత్యేక ట్రాన్స్‌మిషన్ కారిడార్ ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. దుగరాజపట్నం, మచిలీపట్నంలో షిప్ బిల్డింగ్ కేంద్రాలు, తిరుపతి, కొప్పర్తిలలో ఎలక్ట్రానిక్స్, డ్రోన్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పాలనలో ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని, అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభమవుతాయని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారం అభినందనీయమని, పోలవరం, అమరావతి నిర్మాణానికి అండగా నిలుస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

భారత ప్రగతిలో ఏపీది కీలక పాత్ర: పీయూష్ గోయల్

ఈ కార్యక్రమంలో మాట్లాడిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, భారత అభివృద్ధి ప్రస్థానంలో ఆంధ్రప్రదేశ్‌ది చారిత్రక పాత్ర అని కొనియాడారు. శాతవాహనుల కాలం నుంచే ఆంధ్ర ప్రాంతం నౌకా వాణిజ్యానికి ప్రసిద్ధి అని గుర్తుచేశారు. విజనరీ నేత చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకెళుతోందని ప్రశంసించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు "టీమ్ ఇండియా"గా కలిసి పనిచేస్తున్నాయని, కేంద్రం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఏపీ భారీ పెట్టుబడులను ఆకర్షిస్తోందని అన్నారు. 'ఆత్మనిర్భరత, ఆత్మవిశ్వాస్, ఆత్మరక్ష' అనే విధానాలతో దేశం ముందుకు సాగుతోందని, వికసిత్ భారత్ లక్ష్య సాధనలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐఐ డీజీ చంద్రజిత్ బెనర్జీ, అధ్యక్షుడు ముకుంద్ తదితరులు పాల్గొన్నారు.

గంటా సమక్షంలో టీడీపీలోకి 200 కుటుంబాల చేరిక



విశాఖ జిల్లా భీమిలిలో వైసీపీకి ఎదురుదెబ్బ
సీఎం చంద్రబాబు పాలన వల్లే ప్రజలు వస్తున్నారన్న గంటా
రాబోయే ఏ ఎన్నికల్లో అయినా కూటమిదే విజయమని ధీమా

అమరావతి,సామాన్యుడి అస్త్రం

విశాఖపట్నం జిల్లాలో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. భీమిలి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో సుమారు 200 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈరోజు జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఆనందపురం మండలం సొంఠ్యాం గ్రామానికి చెందిన ఈ కుటుంబాలు టీడీపీలో చేరడం స్థానికంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రజలు స్వచ్ఛందంగా అధికార కూటమిలో చేరుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాలన, సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకానికి ఈ చేరికలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రాబోయే ఏ ఎన్నికల్లోనైనా కూటమిదే విజయమని గంటా ధీమా వ్యక్తం చేశారు.ఇటీవలే భీమిలి నియోజకవర్గానికి వైసీపీ కొత్త సమన్వయకర్తగా బొత్స అనూష బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఇది జరిగిన కొన్ని రోజులకే ఈ భారీ చేరికలు జరగడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయని, ఇది ప్రభుత్వ పనితీరుకు ప్రజలు ఇస్తున్న మద్దతును సూచిస్తోందని టీడీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

పండగ వేళ గుడ్‌న్యూస్.. యూపీఐ ఛార్జీలు జనవరికి వాయిదా?



రూ. 2,000 దాటిన యూపీఐ లావాదేవీలపై ఛార్జీల అమలు వాయిదా పడే అవకాశం

పండగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకునే యోచన

వినియోగదారులకు భారం ఉండదు, ఇది కేవలం మర్చంట్ ఛార్జీ అంటున్న కేంద్రం

న్యూఢిల్లీ(సామాన్యుడి అస్త్రం

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా జరిగే భారీ విలువ గల లావాదేవీలపై ప్రతిపాదించిన రుసుము అమలును కొన్ని నెలల పాటు వాయిదా వేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. త్వరలో ప్రారంభం కానున్న పండగ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తోంది.దీనిపై త్వరలోనే అధికారికంగా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రూ. 2,000 కంటే ఎక్కువ విలువైన మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం రుసుమును అక్టోబర్ 15 నుంచి అమలు చేయాలని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) ప్రతిపాదించింది. అయితే, ఈ గడువును వచ్చే ఏడాది జనవరి వరకు పొడిగించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ నిర్ణయం వల్ల పేమెంట్ కంపెనీలు తమ సాంకేతిక వ్యవస్థలను ఆధునికీకరించుకోవడానికి సమయం దొరకడమే కాకుండా, పండగ సీజన్‌లో వ్యాపారులపై అదనపు ఛార్జీల భారం పడకుండా ఉంటుందని అంచనా.ఆరేళ్లకు పైగా ఎలాంటి రుసుము లేకుండా కొనసాగుతున్న యూపీఐ చెల్లింపులపై ఈ ఛార్జీలను ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఇది వినియోగదారులకు ప్రత్యక్షంగా వర్తించదు. ఇది వ్యాపారుల వైపు నుంచి చెల్లించాల్సిన ఇంటర్‌ఛేంజ్ రుసుము. ప్రస్తుతం దేశంలో 50 కోట్లకు పైగా యూపీఐ వినియోగదారులు ఉన్నారు. ఆగస్టు 2026 నెలలోనే యూపీఐ ద్వారా రూ. 29.82 లక్షల కోట్ల విలువైన 2,451 కోట్ల లావాదేవీలు జరిగాయంటే దీని ప్రాధాన్యం అర్థం చేసుకోవచ్చు.

వాయిదా ఎందుకు?

అక్టోబర్ 15 నుంచి ఛార్జీల అమలు మొదలుపెడితే, అది దసరా, దీపావళి వంటి పండగల సమయంలో వినియోగదారుల కొనుగోళ్లపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ కీలక సమయంలో రిటైల్ చెల్లింపులకు అంతరాయం కలగకుండా చూడాలనేది ప్రధాన ఉద్దేశం. అదే సమయంలో, ఈ అదనపు గడువులో పేమెంట్ కంపెనీలు తమ సాంకేతిక వ్యవస్థలను మెరుగుపరుచుకోవడానికి, ఛార్జీల భారాన్ని వినియోగదారులపై పడకుండా ఎలా సర్దుబాటు చేయాలో ప్రణాళిక రచించుకోవడానికి సమయం లభిస్తుంది.

సీఎం అయ్యాక నన్ను స్టింగ్ ఆపరేషన్‌తో ఇరికించే ప్రయత్నం..

తన వద్ద ఫొటోలు, పత్రాలు ఉన్నాయని వెల్లడి

పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు ప్రకటన

స్టింగ్ వెనుక ఉన్నవారు ఎవరో తెలుసన్న సీఎం

అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

తనతో పాటు మరికొందరిపై స్టింగ్స్ జరుగుతున్నాయని ఆరోపణ

న్యూఢిల్లీ(సామాన్యుడి అస్త్రం

కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సంచలన ఆరోపణలు చేశారు. తాను సీఎం అయిన తర్వాత తనను స్టింగ్ ఆపరేషన్‌లో ఇరికించేందుకు ప్రయత్నం జరిగిందని చెప్పారు. దీనికి సంబంధించిన ఫొటోలు, పత్రాలు తన వద్ద ఉన్నాయని తెలిపారు. ఈ వ్యవహారం వెనుక ఎవరున్నారో తనకు తెలుసని అన్నారు.ఢిల్లీలో గురువారం మీడియాతో మాట్లాడిన శివకుమార్.. ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత కొందరు వ్యక్తులు తనను కలిశారని చెప్పారు. వారెవరో, ఎవరి కోసం వచ్చారో తనకు తెలుసన్నారు. “నన్ను ఇరికించేందుకు ప్రయత్నం చేశారు. నా వద్ద ఫొటోలు ఉన్నాయి. ఈ స్టింగ్ ఆపరేషన్ల వెనుక ఉన్న వ్యక్తి ఎవరో నాకు తెలుసు” అని పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై పోలీసులకు కూడా సమాచారం ఇచ్చినట్లు శివకుమార్ వెల్లడించారు. తనను కలిసిన వ్యక్తులకు సంబంధించిన పత్రాలను భద్రపరిచినట్లు చెప్పారు. అయితే ఈ అంశానికి సంబంధించిన పూర్తి వివరాలను ఇప్పుడు బయటపెట్టలేనన్నారు.“వాళ్లు ఏం మాట్లాడేందుకు వచ్చారు? ఎలా వచ్చారు? ఎవరిని కలిశారు? అన్నీ నాకు తెలుసు. దీని వెనుక ఎవరు ఉన్నారో కూడా తెలుసు” అని శివకుమార్ అన్నారు.ప్రభుత్వ అధికారులను కూడా ఇలాంటి ఉచ్చుల్లోకి లాగవచ్చని హెచ్చరించిన ఆయన.. అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు తెలిపారు. తన చుట్టూ మూడు స్థాయుల్లో వ్యక్తులు ఉంటారని, కొందరిని ప్రత్యేకంగా నియమించినట్లు తనకు సమాచారం ఉందని ఆరోపించారు.

తనపైనే కాకుండా మరికొందరిపైనా స్టింగ్ ఆపరేషన్లు జరుగుతున్నాయని శివకుమార్ ఆరోపించారు. వాటి వెనుక ఎవరు ఉన్నారు? వాటికి నిధులు ఎవరు సమకూరుస్తున్నారు? అన్న సమాచారం తన వద్ద ఉందని చెప్పారు. తన ఆరోపణలకు ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు.కాంగ్రెస్ మంత్రులను లక్ష్యంగా చేసుకుని స్టింగ్ ఆపరేషన్లు జరిగే అవకాశం ఉందని ఇటీవల కేబినెట్ సమావేశంలో శివకుమార్ హెచ్చరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో శివకుమార్ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి హెచ్.డీ. కుమారస్వామి ప్రశ్నలు లేవనెత్తారు.కర్ణాటక బీజేపీ అధ్యక్షుడు బీవై విజయేంద్ర కూడా కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు.

సౌదీలో ఉద్రిక్తతలు.. రియాద్‌కు విమానాలు రద్దు చేసిన భారత సంస్థలు


సౌదీలో భద్రతా కారణాలతో రియాద్‌కు విమాన సర్వీసుల రద్దు

ఎయిర్ ఇండియా, ఇండిగో, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ కీలక నిర్ణయం

అక్టోబర్ 10 వరకు విమాన సర్వీసులు నిలిపివేస్తున్నట్లు ప్రకటన

టికెట్ డబ్బులు పూర్తిగా వాపస్ ఇస్తామని స్పష్టం చేసిన సంస్థలు

సౌదీ విమానాశ్రయాలపై హౌతీల దాడుల నేపథ్యంలో ఈ పరిణామం



న్యూఢిల్లీ(సామాన్యుడి అస్త్రం

సౌదీ అరేబియాలో నెలకొన్న తీవ్ర భద్రతాపరమైన ఉద్రిక్తతల నేపథ్యంలో భారతీయ విమానయాన సంస్థలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ప్రముఖ విమానయాన సంస్థలైన ఎయిర్ ఇండియా, ఇండిగో, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్.. సౌదీ రాజధాని రియాద్‌కు నడిపే తమ విమాన సర్వీసులను అక్టోబర్ 10వ తేదీ వరకు రద్దు చేస్తున్నట్లు గురువారం ప్రకటించాయి. ఈ మార్గంలో టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు పూర్తిస్థాయిలో నగదు వాపసు (రిఫండ్) ఇవ్వనున్నట్లు లేదా అదనపు రుసుము లేకుండా ప్రయాణ తేదీని మార్చుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు ఆయా సంస్థలు వెల్లడించాయి.ఇరాన్ మద్దతు గల హౌతీ తిరుగుబాటుదారులు గత కొద్దిరోజులుగా సౌదీ అరేబియాలోని విమానాశ్రయాలు, సైనిక స్థావరాలు, చమురు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో, సౌదీ గగనతలాన్ని తమ సైనిక కార్యకలాపాలకు వేదికగా మార్చుకున్నామని, అందువల్ల అంతర్జాతీయ విమానయాన సంస్థల విమానాలు ఈ మార్గంలో ప్రయాణించవద్దని హౌతీలు గురువారం ఉదయం చివరి హెచ్చరిక జారీ చేశారు. ఈ ముప్పును దృష్టిలో ఉంచుకుని విమానయాన సంస్థలు తమ సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించాయి.బుధవారం రియాద్, అభా విమానాశ్రయాలపై హౌతీ తిరుగుబాటుదారులు జరిపిన దాడుల్లో ముగ్గురు పౌరులు మరణించినట్లు సౌదీ అధికారులు ధ్రువీకరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో రియాద్‌లోని కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయ అధికారులు ప్రయాణికులకు కీలక సూచనలు చేశారు. విమానాశ్రయానికి వచ్చే ముందు తమ విమాన ప్రయాణ స్థితుగతులను తెలుసుకోవడానికి నేరుగా సంబంధిత ఎయిర్‌లైన్స్‌ను సంప్రదించాలని ‘ఎక్స్’ వేదికగా విజ్ఞప్తి చేశారు.”ఈ ప్రాంతంలో వేగంగా మారుతున్న పరిస్థితుల దృష్ట్యా, అక్టోబర్ 10 వరకు రియాద్‌కు విమాన సర్వీసులను రద్దు చేశాం. దీనివల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులకు ఉచిత రీషెడ్యూలింగ్ లేదా పూర్తి రిఫండ్ సౌకర్యం కల్పిస్తున్నాం. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాం” అని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రతినిధి ఒకరు తెలిపారు. తాజా పరిణామాలతో రియాద్ వెళ్లే ప్రయాణికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

సీఈసీ, కమిషనర్ల నియామకాలు రద్దు చేయాలి..



సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్

ఇద్దరు కమిషనర్ల నియామకం, 2023 చట్టంపైనా పిటిషన్‌లో అభ్యంతరం

సెలక్షన్ కమిటీ నుంచి సీజేఐని తొలగించడాన్ని ప్రశ్నించిన పిటిషనర్

సీఈసీ రాజీనామా కోరుతూ దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలు

న్యూఢిల్లీ(సామాన్యుడి అస్త్రం

దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్న తరుణంలో, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ నియామకానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆయనతో పాటు మరో ఇద్దరు ఎన్నికల కమిషనర్ల నియామకాలను సవాలు చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది.సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి నియామకాలను రద్దు చేయాలని పిటిషనర్ కోరారు. ఎన్నికల కమిషనర్ల నియామకం ప్రక్రియకు సంబంధించి తీసుకువచ్చిన 2023 చట్టాన్ని సైతం ఈ పిటిషన్‌లో సవాలు చేశారు. ముఖ్యంగా కమిషనర్లను ఎంపిక చేసే కమిటీ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని (సీజేఐ) తొలగించడాన్ని పిటిషనర్ తీవ్రంగా తప్పుబట్టారు.మరోవైపు, ‘సర్’ ప్రక్రియను రద్దు చేయాలని, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ పాల్గొన్నారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా ఒక్కటే తమ అంతిమ లక్ష్యం కాదని, ఆయన స్థానంలో మరొకరు వచ్చినా మార్పు ఉండదని, అందుకే ఆ వివాదాస్పద ప్రక్రియనే పూర్తిగా రద్దు చేయాలని నిరసనకారులు స్పష్టం చేశారు.ఎన్నికల వ్యవస్థలో సమూల ప్రక్షాళన జరగాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10వ తేదీ నుంచి సీజేపీ, వివిధ విద్యార్థి సంఘాలు సుదీర్ఘ పోరాటాలకు పిలుపునిచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఢిల్లీ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా భారీగా పోలీసు, భద్రతా బలగాలను మోహరించేందుకు సిద్ధమవుతోంది.

‘సర్’ వివాదంలో కీలక పరిణామం..

ఈసీని బలహీనపర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ ఆందోళన

ఆధారాలు లేకుండా ‘ఓట్ల చోరీ’ ఆరోపణలు చేయొద్దంటూ అభ్యంతరం

‘సర్’ చట్టబద్ధమైన ప్రక్రియ అని మాజీ జడ్జీల మద్దతు

ఎన్నికలపై నమ్మకం దెబ్బతింటే అశాంతి పెరుగుతుందని హెచ్చరిక

రాజ్యాంగ సంస్థలను కించపరచొద్దని హితవు



న్యూఢిల్లీ(సామాన్యుడి అస్త్రం

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై రాజకీయ వివాదం కొనసాగుతున్న వేళ 42 మంది మాజీ న్యాయమూర్తులు బహిరంగ లేఖ రాశారు. ఎన్నికల సంఘం (ఈసీఐ), న్యాయవ్యవస్థ సహా రాజ్యాంగ సంస్థలను బలహీనపర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు.ఆధారాలు లేకుండా ‘ఓట్ల చోరీ’ అంటూ ఆరోపణలు చేయడంపై మాజీ న్యాయమూర్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. రాజ్యాంగ సంస్థలను పదేపదే ‘దొంగలు’, ‘లోపభూయిష్టమైనవి’ అంటూ ముద్ర వేయడం ప్రజల్లో విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని పేర్కొన్నారు.సంస్థలను విమర్శించడం ప్రజాస్వామ్యంలో హక్కు. కానీ వాటిని కించపరచడం మాత్రం కాదు’ అని లేఖలో స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యానికి విశ్వాసమే కీలకమని పేర్కొన్నారుఓటర్ల జాబితాలను ప్రక్షాళన చేసేందుకు చేపట్టిన చట్టబద్ధమైన ప్రక్రియ ‘సర్’ అని మాజీ న్యాయమూర్తులు పేర్కొన్నారు. ఎన్నికలపై ప్రజల్లో నమ్మకాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు అశాంతికి దారితీయొచ్చని హెచ్చరించారు. అలాంటి పరిస్థితులు అరాచక శక్తులకు ఊతమివ్వొచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హేమంత్ గుప్తా, జస్టిస్ పంకజ్ మిట్టల్ సహా పలువురు ఈ లేఖపై సంతకం చేశారు. జమ్మూ కశ్మీర్, ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీసీ పటేల్, కర్ణాటక హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుభ్రో కమల్ ముఖర్జీ, సిక్కిం హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రమోద్ కోహ్లీ కూడా సంతకం చేసిన వారిలో ఉన్నారు.ఈ పరిణామాల మధ్య కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన నిరసనలపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ స్పందించారు. ఎన్నికల సంఘం నిర్వహించిన ఎన్నికల్లో గెలిచిన స్థానాలకు ప్రతిపక్ష నేతలు రాజీనామా చేయాలని సవాల్ చేశారు. ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేస్తూ ప్రజల్లో విషం నింపే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.

బరువు తగ్గడానికి నడక, కార్డియో.. ఏది ఎంచుకోవాలి?

బరువు తగ్గడానికి 10,000 అడుగుల నడక, 30 నిమిషాల కార్డియో మధ్య పోలిక
రోజంతా చేసే నడకతో ఎక్కువ క్యాలరీలు ఖర్చు, నియంత్రణలో ఆకలి కూడా
తక్కువ సమయంలో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కార్డియో వ్యాయామాలు ఉత్తమం
రెండింటినీ కలిపి చేసే హైబ్రిడ్ విధానమే ఉత్తమ ఫలితాలను ఇస్తుందంటున్న నిపుణులు





ఫిట్‌నెస్ ప్రపంచంలో చాలామంది లక్ష్యం బరువు తగ్గడమే. దీనికోసం ఎన్నో రకాల డైట్లు, వ్యాయామ పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. అయితే, వీటిలో అత్యంత ప్రాచుర్యం పొందినవి రెండు.. ఒకటి రోజూ 10,000 అడుగులు నడవడం, మరొకటి 30 నిమిషాల పాటు కార్డియో వ్యాయామం చేయడం. బరువు తగ్గాలనే లక్ష్యంతో ఉన్నవారు ఈ రెండింటిలో ఏది ఎంచుకోవాలనే విషయంలో తరచూ గందరగోళానికి గురవుతుంటారు. ఈ రెండు పద్ధతులు క్యాలరీలను బర్న్ చేసి, ఆరోగ్యాన్ని మెరుగుపరిచినప్పటికీ, వాటి పనితీరు, ఫలితాలు వేర్వేరుగా ఉంటాయి. మరి వీటిలో దేనివల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో, ఏది ఎంచుకుంటే మంచిదో వివరంగా చూద్దాం.

10,000 అడుగుల నడకతో ప్రయోజనాలు

రోజంతా చురుకుగా ఉండాలనే ఉద్దేశంతో 10,000 అడుగుల నడక అనే లక్ష్యం ప్రాచుర్యం పొందింది. ఇది తక్కువ శ్రమతో కూడిన వ్యాయామం. ఫిట్‌నెస్ ప్రయాణం కొత్తగా మొదలుపెట్టేవారికి, నెమ్మదిగా బరువు తగ్గాలనుకునేవారికి ఇది ఒక అద్భుతమైన మార్గం. 10,000 అడుగులు నడవడం ద్వారా ఒక వ్యక్తి బరువును బట్టి సుమారు 350 నుంచి 500 క్యాలరీలు ఖర్చవుతాయి. తీవ్రమైన వ్యాయామంలా కాకుండా, ఇది విపరీతమైన ఆకలిని లేదా అలసటను కలిగించదు. దీనివల్ల, వ్యాయామం తర్వాత ఎక్కువగా తినే ప్రమాదం తగ్గుతుంది. అంతేకాకుండా రోజంతా క్యాలరీలు ఖర్చు కావడానికి ఈ పద్ధతి సహాయపడుతుంది. తీవ్రమైన వ్యాయామం చేసినప్పుడు కలిగే అలసట కారణంగా మిగతా రోజంతా స్తబ్దుగా ఉండిపోయే ప్రమాదం నడకతో ఉండదు.

30 నిమిషాల కార్డియోతో లాభాలు

నిర్ణీత సమయంలో గుండె వేగాన్ని పెంచి, తక్కువ సమయంలో ఎక్కువ క్యాలరీలను బర్న్ చేయడానికి కార్డియో వ్యాయామాలు రూపొందించబడ్డాయి. సాధారణంగా 30 నిమిషాల కార్డియో సెషన్‌లో 150 నుంచి 250 క్యాలరీలు ఖర్చవుతాయి. క్యాలరీల ఖర్చు నడకతో పోలిస్తే తక్కువగా అనిపించినా, గుండె ఆరోగ్యానికి కార్డియో అత్యంత శ్రేష్ఠమైనది. ఇది గుండె, ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా, హై-ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ (హెచ్ఐఐటీ) వంటి కార్డియో వ్యాయామాలు 'ఆఫ్టర్‌బర్న్ ఎఫెక్ట్'ను కలిగిస్తాయి. అంటే.. వ్యాయామం ముగిసిన తర్వాత కూడా కొన్ని గంటల పాటు శరీరం క్యాలరీలను బర్న్ చేస్తూనే ఉంటుంది. కేవలం 30 నిమిషాల సమయం మాత్రమే ఉన్నవారికి ఇది ఎంతో ప్రయోజనకరం. అయితే, దీనివల్ల కలిగే తీవ్రమైన అలసట, ఆకలి కొన్నిసార్లు ప్రతికూలంగా మారవచ్చు.

ఏది ఎంచుకోవాలి?.. నిపుణుల సూచన

బరువు తగ్గడానికి ఏ పద్ధతి ఉత్తమమనేది వ్యక్తిగత ఇష్టాలు, ఫిట్‌నెస్ స్థాయిలు, శారీరక పరిమితులపై ఆధారపడి ఉంటుంది. కొందరికి నడక సౌకర్యంగా, స్థిరంగా కొనసాగించేలా ఉంటే, మరికొందరికి కార్డియో ద్వారా వేగవంతమైన ఫలితాలు కనిపించవచ్చు. అయితే, నిపుణులు మాత్రం ఈ రెండింటినీ కలిపి అనుసరించే 'హైబ్రిడ్ విధానాన్ని' సూచిస్తున్నారురోజూ కనీసం 7,000 నుంచి 10,000 అడుగుల నడకను లక్ష్యంగా పెట్టుకోవడం ద్వారా రోజంతా క్యాలరీలు ఖర్చయ్యేలా చూసుకోవచ్చు. దీనికి అదనంగా, వారానికి 2-3 సార్లు 30 నిమిషాల కార్డియో సెషన్లను జోడించడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఫిట్‌నెస్ స్థాయిలు గణనీయంగా పెరుగుతాయి. ఈ వ్యాయామ ప్రణాళికతో పాటు పోషకాలతో కూడిన సమతులాహారం తీసుకుంటే బరువు తగ్గాలనే లక్ష్యాన్ని ఆరోగ్యకరంగా, సమర్థవంతంగా చేరుకోవచ్చు అనేది నిపుణుల మాట.

నిశ్శబ్దంగా ముంచుకొస్తున్న 'ఏట్రియల్ ఫిబ్రిలేషన్'.. భారత్‌లో 80 లక్షల మందికి ఏఎఫ్ ముప్పు



గుండె లయ తప్పే ఏట్రియల్ ఫిబ్రిలేషన్ పై పెరుగుతున్న ఆందోళన
భారత్‌లో దాదాపు 80 లక్షల మంది బాధితులు
ఏఎఫ్ వల్ల పక్షవాతం వచ్చే ప్రమాదం ఐదు రెట్లు అధికం
రక్తాన్ని పలుచన చేసే మందులతో పక్షవాతాన్ని 70 శాతం నివారించే అవకాశం
జీవనశైలి మార్పులతో ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌కు చెక్!

గుండె వేగంగా కొట్టుకోవడం, ఛాతీలో దడ, లేదా కారణం లేకుండా ఆయాసం రావడం వంటి లక్షణాలను చాలామంది తేలిగ్గా తీసుకుంటారు. కానీ, ఇవి 'ఏట్రియల్ ఫిబ్రిలేషన్' (ఏఎఫ్) అనే తీవ్రమైన గుండె జబ్బుకు సంకేతాలు కావచ్చు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత సాధారణమైన ఈ గుండె లయ రుగ్మత, నివారించగలిగే పక్షవాతానికి ఒక ప్రధాన కారణంగా మారుతోంది. గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్ (జీబీడీ) అధ్యయనం ప్రకారం, భారతదేశంలో సుమారు 80 లక్షల మంది ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌తో జీవిస్తున్నారు. వృద్ధాప్యం, ఊబకాయం, మధుమేహం, అధిక రక్తపోటు వంటి సమస్యలు పెరగడంతో ఈ పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఏమిటీ ఏట్రియల్ ఫిబ్రిలేషన్?

డ్యూక్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ క్రిస్టోఫర్ గ్రాంగెర్ ప్రకారం, గుండె పై గదుల్లో (ఏట్రియా) అసాధారణమైన ఎలక్ట్రికల్ సంకేతాలు ఏర్పడినప్పుడు ఏట్రియల్ ఫిబ్రిలేషన్ సంభవిస్తుంది. "దీనివల్ల గుండె పై గదులు ఒక క్రమపద్ధతిలో కాకుండా అస్తవ్యస్తంగా, వేగంగా కొట్టుకుంటాయి" అని ఆయన వివరించారు.కొంతమందిలో గుండె దడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, త్వరగా అలసిపోవడం వంటి లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. అయితే చాలా మందిలో ఇది 'సైలెంట్ ఏఎఫ్'గా ఉంటుంది. అంటే, ఎలాంటి లక్షణాలు బయటకు కనిపించవు. తీవ్రమైన సమస్యలు ఎదురయ్యే వరకు ఈ వ్యాధి ఉన్నట్టు కూడా తెలియదు. అసాధారణ గుండె లయను గుర్తించే స్మార్ట్‌వాచ్‌ల ద్వారా కూడా ఈ పరిస్థితిని ముందుగా పసిగట్టే అవకాశం ఉందని డాక్టర్ గ్రాంగెర్ తెలిపారు.

ప్రధాన ప్రమాదం పక్షవాతమే

ఏట్రియల్ ఫిబ్రిలేషన్ వల్ల ఎదురయ్యే అతిపెద్ద ప్రమాదం పక్షవాతం. గుండె గదులు సరిగా సంకోచించనప్పుడు, రక్తం అక్కడే నిలిచిపోయి గడ్డకట్టే అవకాశం ఉంది. ఈ రక్తం గడ్డకట్టిన ముక్క మెదడుకు ప్రయాణించి రక్తనాళాలను అడ్డుకుంటే, ఇస్కీమిక్ స్ట్రోక్ (పక్షవాతం) వస్తుంది. ఏట్రియల్ ఫిబ్రిలేషన్ వల్ల పక్షవాతం వచ్చే ప్రమాదం ఐదు రెట్లు పెరుగుతుందని, ప్రతి ఐదు పక్షవాత కేసులలో ఒకటి దీనితో సంబంధం కలిగి ఉంటుందని డాక్టర్ గ్రాంగెర్ తెలిపారు. ఈ రకమైన స్ట్రోక్స్ చాలా తీవ్రంగా ఉండి, శాశ్వత అంగవైకల్యానికి దారితీస్తాయి.

చికిత్స.. నివారణ

ఏఎఫ్ సంబంధిత పక్షవాతాన్ని నివారించడానికి యాంటీకాగ్యులెంట్లు (రక్తాన్ని పల్చబరిచే మందులు) అత్యంత ప్రభావవంతమైన మార్గం. "ఈ మందులు వాడటం ద్వారా ఏఎఫ్ వల్ల వచ్చే పక్షవాతాలలో 70 శాతం వరకు నివారించవచ్చు" అని డాక్టర్ గ్రాంగెర్ పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో గుండె లయను నియంత్రించే మందులు లేదా కాథెటర్ అబ్లేషన్ అనే ప్రక్రియ ద్వారా కూడా చికిత్స అందిస్తారు.వయసు, జన్యుపరమైన కారణాలు ప్రమాదాన్ని పెంచినప్పటికీ, జీవనశైలి మార్పుల ద్వారా దీనిని నివారించవచ్చు లేదా ఆలస్యం చేయవచ్చు. రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవడం, ఆరోగ్యకరమైన బరువును పాటించడం, క్రమం తప్పని వ్యాయామం, ధూమపానానికి దూరంగా ఉండటం, ఆల్కహాల్ పరిమితం చేయడం వంటివి చాలా ముఖ్యం. పక్షవాతం వచ్చిన తర్వాత చికిత్సకు అయ్యే భారీ ఖర్చుతో పోలిస్తే, ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌ను ముందుగా గుర్తించి చికిత్స తీసుకోవడం ఎంతో మేలని నిపుణులు సూచిస్తున్నారు.

ఇంట్లో ఉండే 10,000 అడుగులు.. ఈ చిట్కాలతో చాలా సులభం!

రోజూ 10 వేల అడుగులు నడవాలని చాలామంది లక్ష్యంగా పెట్టుకుంటారు. ఇది గుండె ఆరోగ్యం మెరుగుపడటానికి, బరువు నియంత్రణకు, ఎముకలు బలంగా ఉండటానికి, మానసిక ఉల్లాసానికి ఉపయోగపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. అయితే ఉద్యోగం, వర్షాలు, ఎండలు లేదా ఇతర కారణాల వల్ల బయటకు వెళ్లి నడవడం అందరికీ సాధ్యం కాదు. అలాంటి వారికి ఇంట్లోనే 10 వేల అడుగులు పూర్తి చేసే మార్గాలు కూడా ఉన్నాయి.సాధారణంగా మోస్తరు వేగంతో నడిస్తే 10 నిమిషాల్లో సుమారు వెయ్యి అడుగులు పడతాయి. అంటే రోజుకు 10 వేల అడుగులు పూర్తి చేయాలంటే దాదాపు 100 నిమిషాలు నడవడం అవసరం. అయితే ఒకేసారి చేయాల్సిన అవసరం లేదు. రోజంతా చిన్న చిన్న భాగాలుగా విభజించుకుంటే లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చు. ఉదయం 20 నిమిషాలు, భోజనం తర్వాత మూడు సార్లు 10 నిమిషాల చొప్పున, ఫోన్‌లో మాట్లాడేటప్పుడు నడవడం, సాయంత్రం మరో 20 నిమిషాలు నడిస్తే 10 వేల అడుగులు పూర్తి చేయవచ్చు.ఒకేచోట నడవండి: టీవీ చూస్తూ, పాటలు వింటూ లేదా పాడ్‌కాస్ట్ వింటూ ఒకేచోట నడవొచ్చు. అప్పుడప్పుడు మోకాళ్లను పైకెత్తుతూ నడిస్తే మరింత వ్యాయామం చేసినట్లవుతుంది.ఫోన్‌లో మాట్లాడేటప్పుడు: ఫోన్ కాల్ వచ్చిన ప్రతిసారీ ఇంట్లోనే అటూ ఇటూ నడవండి. అరగంట మాట్లాడితే వేలాది అడుగులు సులభంగా పూర్తవుతాయి.మెట్లు ఎక్కండి: ఇంట్లో మెట్లు ఉంటే వాటిని ఉపయోగించుకోండి. మెట్లు ఎక్కడం, దిగడం వల్ల అడుగులు పెరగడంతో పాటు గుండె పనితీరు కూడా మెరుగుపడుతుంది.

డెంగీపై భారత్‌కు తొలి వ్యాక్సిన్.. 'క్యూడెంగా'కు ఆమోదం!



వర్షాకాలం మొదలైతే డెంగీ భయం వెంటాడటం మనకు కొత్త కాదు. ఏటా వేలాది మంది ఆసుపత్రుల పాలవుతుంటారు. అలాంటి డెంగీ నియంత్రణలో భారత్ కీలక ముందడుగు వేసింది. దేశంలో తొలి డెంగీ వ్యాక్సిన్‌గా జపాన్‌కు చెందిన టకెడా కంపెనీ రూపొందించిన 'క్యూడెంగా'కు 'కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ (సీడీఎస్‌సీఓ) ఆమోదం తెలిపింది. దీంతో డెంగీ నివారణలో భారత్‌కు మరో కీలక ఆయుధం అందుబాటులోకి రానుంది.భారత్‌లో గత రెండు దశాబ్దాలుగా డెంగీ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. పట్టణీకరణ, వాతావరణ మార్పులు, దోమల వ్యాప్తికి అనుకూల పరిస్థితులు, జనాభా పెరుగుదల ఇందుకు ప్రధాన కారణాలుగా నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న డెంగీ కేసుల్లో దాదాపు మూడో వంతు భారత్‌లోనే ఉంటాయని అంచనా. ముఖ్యంగా వర్షాకాలం, ఆ తర్వాతి నెలల్లో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులపై తీవ్ర ఒత్తిడి పడుతోంది.క్యూడెంగా (టీఏకే-003)ను జపాన్‌కు చెందిన ఔషధ సంస్థ టకెడా అభివృద్ధి చేసింది. ఇది లైవ్ అటెన్యుయేటెడ్ టెట్రావాలెంట్ వ్యాక్సిన్. అంటే డెంగీ వైరస్‌లోని నాలుగు రకాలైన డెన్‌వీ-1, డెన్‌వీ-2, డెన్‌వీ-3, డెన్‌వీ-4పై రోగనిరోధక శక్తిని పెంచేలా రూపొందించారు. ఈ వ్యాక్సిన్‌ను మూడు నెలల వ్యవధిలో రెండు డోసులుగా ఇస్తారు. చర్మం కింద ఇంజెక్షన్ రూపంలో వేస్తారు. డెంగీ అధికంగా ఉన్న దేశాల్లో సమగ్ర నియంత్రణ వ్యూహంలో భాగంగా దీన్ని వినియోగించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ఇప్పటికే సూచించింది.ఈ వ్యాక్సిన్‌కు మరో ప్రత్యేకత కూడా ఉంది. గతంలో అందుబాటులో ఉన్న డెంగ్‌వాక్సియా వ్యాక్సిన్ తీసుకునే ముందు వ్యక్తికి ఇప్పటికే డెంగీ సోకిందో లేదో రక్త పరీక్ష చేయాల్సి వచ్చేది. అలాంటి అవసరం క్యూడెంగాకు లేదు. డెంగీ వచ్చినా, రాకపోయినా ఈ వ్యాక్సిన్ ఇవ్వొచ్చు. దీంతో సామూహిక టీకా కార్యక్రమాలను సులభంగా నిర్వహించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం యూరోపియన్ యూనియన్, బ్రిటన్, బ్రెజిల్, ఇండోనేషియా, అర్జెంటీనా సహా 40కిపైగా దేశాల్లో ఈ వ్యాక్సిన్‌కు అనుమతులు లభించాయి. ఇప్పుడు ఆ జాబితాలో భారత్ కూడా చేరింది.క్యూడెంగా ప్రభావంపై నిర్వహించిన ట్రైల్స్ ఫేజ్-3 క్లినికల్ అధ్యయనంలో 20 వేల మందికిపైగా పిల్లలు, యువత పాల్గొన్నారు. సుమారు నాలుగున్నరేళ్ల పరిశీలనలో ఆసుపత్రిలో చేరే పరిస్థితిని 84 శాతం వరకు తగ్గించినట్లు గుర్తించారు. ప్రయోగశాల పరీక్షల్లో నిర్ధారిత డెంగీ కేసులపై దాదాపు 61 శాతం రక్షణ కల్పించినట్లు వెల్లడైంది. గతంలో సోకిన వారికైనా, సోకని వారికైనా తీవ్రమైన డెంగీ ప్రమాదాన్ని తగ్గించడంలో మంచి ఫలితాలు కనిపించాయి. వైరస్ రకాన్ని బట్టి ప్రభావంలో కొంత తేడా ఉన్నప్పటికీ మొత్తం ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.భారత్‌లో ఈ వ్యాక్సిన్ ధరను ఇంకా ప్రకటించలేదు. అయితే హైదరాబాద్‌కు చెందిన 'బయోలాజికల్-ఈ'తో టకెడా ఇప్పటికే ఉత్పత్తి ఒప్పందం కుదుర్చుకుంది. ఏడాదికి ఐదు కోట్ల డోసులు తయారు చేసే సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయంగా తయారీ ప్రారంభమైతే ధరలు తగ్గే అవకాశముందని భావిస్తున్నారు. మొదట ప్రైవేటు ఆసుపత్రుల్లో అందుబాటులోకి వస్తుందా, లేక ప్రభుత్వ టీకా కార్యక్రమంలో చేర్చుతారా అన్న విషయంపై త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ప్రతి 10 మంది భారతీయుల్లో 9 మందికి కొలెస్ట్రాల్ సమస్య..



భారతీయుల ఆరోగ్యంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్-ఇండియా డయాబెటిస్ (ఐసీఎంఆర్-ఎండీఆర్) నిర్వహించిన జాతీయ స్థాయి అధ్యయనంలో అత్యంత ఆందోళనకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశంలో ప్రతి 10 మంది వయోజనుల్లో దాదాపు 9 మంది (87.3 శాతం) ఏదో ఒక రకమైన 'డైస్లిపిడెమియా'తో బాధపడుతున్నారని ఈ సర్వే తేల్చింది. డైస్లిపిడెమియా అంటే రక్తంలో కొవ్వుల (లిపిడ్స్) నిష్పత్తి అసాధారణంగా ఉండటం. సాధారణ భాషలో చెప్పాలంటే.. చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) లేదా ట్రైగ్లిజరైడ్స్ ఎక్కువగా ఉండటం, మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) తక్కువగా ఉండటం. ఇది గుండె జబ్బులు, గుండెపోటు, పక్షవాతం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు ప్రధాన కారణమవుతుంది.ప్రఖ్యాత 'జర్నల్ ఆఫ్ క్లినికల్ లిపిడాలజీ'లో ప్రచురితమైన ఈ అధ్యయనం కోసం దేశవ్యాప్తంగా 23,665 మంది నుంచి శాంపిల్స్ సేకరించి విశ్లేషించారు. ఈ సర్వే ఫలితాలు కొలెస్ట్రాల్ సమస్య అనేది కొద్దిమందికి మాత్రమే పరిమితమైనది కాదని, ఇది దేశవ్యాప్తంగా సర్వసాధారణ ఆరోగ్య సమస్యగా మారిపోయిందని స్పష్టం చేశాయి.

పట్టణం, పల్లె తేడా లేదు.. మహిళల్లోనే ఎక్కువ

ఈ అధ్యయనంలో మరికొన్ని కీలక విషయాలు వెల్లడయ్యాయి. కొలెస్ట్రాల్ సమస్య కేవలం పట్టణ ప్రాంతాలకే పరిమితం కాలేదు. పట్టణాల్లో 89 శాతం మంది ఈ సమస్యతో బాధపడుతుంటే, గ్రామీణ ప్రాంతాల్లోనూ 86.5 శాతం మంది దీని బారిన పడ్డారు. అంటే, జీవనశైలితో సంబంధం లేకుండా ఈ ముప్పు విస్తరిస్తోందని అర్థమవుతోంది. ఇక లింగాల వారీగా చూస్తే, పురుషుల (83.5 శాతం) కంటే మహిళల్లోనే (91.1 శాతం) ఈ సమస్య తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. భారతీయుల్లో అత్యంత సాధారణంగా కనిపించే సమస్య మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్-సీ) తక్కువగా ఉండటమేనని, జనాభాలో 66.8 శాతం మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని నివేదిక పేర్కొంది.

యువతకే పెను ముప్పు

అధ్యయనంలో అత్యంత ఆందోళన కలిగించే అంశం యువతపై దీని ప్రభావం. పాశ్చాత్య దేశాల్లో 50-60 ఏళ్ల వయసులో కొలెస్ట్రాల్ సమస్యలు తీవ్రమవుతుండగా, భారతదేశంలో కేవలం 30-39 ఏళ్ల వయసులోనే ఇది గరిష్ఠ స్థాయికి చేరుకుంటోంది.

ఆ పద్ధతి నాకు నచ్చలేదు

‘కథ పాతదే అయినా.. తెరకెక్కించే విధానం కొత్తగా ఉంటే చాలు సక్సెస్ అదే వస్తుంది. అందుకే.. కథ ఎంత ముఖ్యమో, దాన్ని తెరకెక్కించే దర్శకుడి అభిరుచి కూడా అంతే ముఖ్యం’ అంటున్నది మలయాళ మందారం అనుపమ పరమేశ్వరన్. సినిమాలను ఎంపిక చేసుకునే విషయంలో తాను ఏ విధమైన అంశాలను పరిగణనలోకి తీసుకుంటుందో ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికరంగా తెలిపింది అనుపమ పరమేశ్వరన్.‘ఇటీవల ఓ కథ విన్నాను. చాలా బాగుంది. అయితే.. కథ రైటర్ వినిపించారు. డైరెక్టర్ మాత్రం సైలెంట్‌గా కూర్చొని, నాతోపాటు వింటున్నారు. నాకెందుకో ఆ పద్ధతి నచ్చలేదు. కథ చెప్పాల్సింది దర్శకుడు. దాన్ని తెరకెక్కించాల్సిందీ దర్శకుడే. అలాంటి స్థానంలో ఉండి, అలా సైలెంట్‌గా కూర్చోవడం నాకెందుకో ఇబ్బందిగా అనిపించింది. సినిమా లొకేషన్ ఓ పిక్నిక్‌లా ఉండాలని కోరుకుంటాన్నేను. డైరెక్టర్ సైతం మాతో కలిసిపోవాలి. సరదా సరదాగా షూటింగ్ జరగాలి.అలా అయితే అవుట్‌పుట్ కూడా బావుంటుంది. అందుకే.. యువతరంతో పనిచేసేందుకే నేనెక్కువగా ఇష్టపడతా. అలాగే కొత్తవాళ్లతో ఇంటిమేటెడ్ సీన్స్ అంటే కూడా నేను ఇబ్బందిగా ఫీలవుతా. కథ డిమాండ్ చేసినా, పరిచయం లేనివారితో చనువుగా ఉండే సన్నివేశాలు చేయడం కాస్త కష్టంగా ఉంటుంది. నా వరకూ సినిమా ఓకే చేసే విషయంలో కథతోపాటు దర్శకుడు కూడా నాకు ట్యూన్ అవ్వాలి. అప్పుడే సినిమాను అంగీకరిస్తా. కథ బాగుండి, దర్శకుడు విషయంలో డౌట్ వల్ల వదులుకున్న ప్రాజెక్టులు చాలా ఉన్నాయి’ అంటూ గుర్తు చేసుకున్నది అనుపమ పరమేశ్వరన్.



పవన్ కల్యాణ్ అంటే చిన్నప్పటి నుంచి క్రేజ్



తెలుగు, తమిళ చిత్రాలతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆనంది.. ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌పై చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. చిన్నప్పటి నుంచి తాను పవన్ కల్యాణ్‌కు పెద్ద అభిమానినని, ఆయనే తన క్రష్ అని ఆమె తన మనసులోని మాటను వెల్లడించారు.తన తాజా చిత్ర ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఆనంది మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా, మీకు ఇష్టమైన హీరో ఎవరు? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆమె ఏమాత్రం తడుముకోకుండా సమాధానమిచ్చారు. “చిన్నప్పటి నుంచి నాకు పవన్ కల్యాణ్ గారంటే ఎంతో ఇష్టం. నిజం చెప్పాలంటే చిన్నతనం నుంచే ఆయనే నా క్రష్” అంటూ తన అభిమానాన్ని చాటుకున్నారు.

‘నన్ను కాల్చేందుకు కట్టెలు దాచి ఉంచా’


ప్రముఖ విలక్షణ నటుడు నానా పటేకర్ (75) గోవాలోని తన నివాసంలో ఈరోజు ఉదయం కన్నుమూశారు. ఆయన మరణవార్తతో చిత్ర పరిశ్రమ దిగ్భ్రాంతికి గురైంది. ఈ విషాద సమయంలో ఆయన తన మరణం, దహన సంస్కారాల గురించి గతంలో చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జీవితం పట్లనే కాకుండా మరణం పట్ల కూడా ఆయనకున్న నిర్మొహమాటమైన, విలక్షణమైన వైఖరి అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.



ఫేక్ న్యూస్, ఏఐ కంటెంట్.. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కంగనా రనౌత్

ప్రముఖ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ తన వ్యక్తిత్వ, ప్రచార హక్కుల పరిరక్షణ కోరుతూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పేరు, ఫోటో, గొంతును వాణిజ్యపరంగా వినియోగిస్తున్నారని, ముఖ్యంగా తప్పుడు వార్తలు, కృత్రిమ మేధ (ూ×) సాయంతో సృష్టించిన కంటెంట్ ద్వారా తన ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నారని ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టిన న్యాయస్థానం, ప్రతివాదులకు సమన్లు జారీ చేసింది.జస్టిస్ వికాస్ మహాజన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. కంగనా రనౌత్ తరఫున న్యాయవాది సాకేత్ సిక్రీ వాదనలు వినిపిస్తూ, ఆమె ప్రతిష్ఠను మసకబార్చే విధంగా ఉన్న పలు వెబ్ లింకులను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో కొన్ని యానిమేటెడ్ వీడియోలు, మీమ్స్ రూపంలో ఉన్నాయని, అవి వ్యంగ్య ధోరణిలో ఉన్నట్లు కోర్టు వ్యాఖ్యానించింది. అయితే, ప్రస్తుత దశలో వాటిని తొలగించాలని తాము ఒత్తిడి చేయడం లేదని కంగనా తరఫు న్యాయవాది స్పష్టం చేశారు. దావాకు సంబంధించిన నోటీసులు ముందే అందడంతో, కొందరు ప్రతివాదులు ఇప్పటికే అభ్యంతరకర కంటెంట్‌ను తొలగించారని ఆయన న్యాయస్థానానికి వివరించారు.

‘మండాడి’ (నెట్ ఫ్లిక్స్) మూవీ రివ్యూ!



తమిళంలో చాలా చిన్న చిన్న పాత్రలతో తన ప్రయాణాన్ని ప్రారంభించిన సూరి, ఇప్పుడు కథానాయకుడిగా విజయాలను అందుకుంటూ దూసుకెళుతున్నాడు. తన బాడీ లాంగ్వేజ్ కి తగిన పాత్రలను ఎంచుకుంటూ ముందుకు వెళుతున్నాడు. తెలుగులో సుహాస్ కూడా తన కెరియర్ విషయంలో అలాగే ఎదగడం కనిపిస్తుంది. అలాంటి ఈ ఇద్దరూ ప్రధానమైన పాత్రలను పోషించిన సినిమానే ‘మండాడి’. మది మారన్ పుగళేంది దర్శకత్వం వహించిన ఈ సినిమా, సెప్టెంబర్ 10వ తేదీన థియేటర్లకు వచ్చింది. ఈ రోజు (అక్టోబర్ 8వ తేదీ) నుంచి ‘నెట్ ఫ్లిక్స్’లో స్ట్రీమింగ్ అవుతోంది.అది సముద్ర తీరప్రాంతంలోని ‘కళింగపట్నం’ అనే ఊరు. అక్కడ అంతా జాలరులు నివసిస్తూ ఉంటారు. ‘జాతర’కి ముందు అక్కడ పడవ పందాలు నిర్వహిస్తూ ఉండటం తరతరాల నుంచి వస్తుంటుంది. పడవ పందాలలో ఎప్పుడూ కూడా ‘మండాడి’ జట్టు విజయాన్ని సాధిస్తూ ఉంటుంది. ఈ జట్టుకి ‘కాళీ’ (సూరి) పులి (సుహాస్) ప్రాతినిధ్యం వహిస్తుంటారు. ఇద్దరూ కూడా మంచి స్నేహితులు. పడవ పోటీలకు సంబంధించిన మెళకువలను వాళ్లు ‘మునెయ్య’ (సత్యరాజ్) దగ్గర నేర్చుకుంటారు. మునెయ్య కూతురు చిలకమ్మ (మహిమా నంబియార్) .. కాళీ ప్రేమించుకుంటూ ఉంటారు. వాళ్లిద్దరూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటారు. ఆ తరువాత జరిగిన కొన్ని అనూహ్యమైన సంఘటనల కారణంగా కాళీ తన ఊరొదిలి వెళ్లిపోతాడు. నగరంలో చిన్నపాటి ఉద్యోగాన్ని సంపాదించుకుని కాలం గడుపుతూ ఉంటాడు. అలా 20 ఏళ్లు గడిచిపోతాయి. ఎప్పటిలానే కళింగపట్నంలో పడవపందాలు మొదలవుతాయి. అప్పుడు జరిగిన గొడవలలో ‘పులి’ కొడుకు కిశోర్ గాయపడతాడు.

సూర్య ‘సీన్’ నుంచి ఫస్ట్ సింగిల్..



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కథానాయకుడిగా, విలక్షణ దర్శకుడు జిత్తు మాధవన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ‘సీన్’. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా నుంచి మేకర్స్ తాజాగా కీలక అప్‌డేట్ ఇచ్చారు. గురువారం ఈ చిత్రం నుంచి “అమ్మో ఇది ఎవర్రా” అనే మొదటి పాటను విడుదల చేశారు. తమిళంలో “ఆతి ఇవ యార్రా” పేరుతో విడుదలైన ఈ పాట సినీ ప్రియులను, అభిమానులను ఆకట్టుకుంటోంది.నిర్మాణ సంస్థ ఝగరం స్టూడియోస్ తమ అధికారిక ఎక్స్ ఖాతాలో ఈ పాటను పంచుకుంది. సుషిన్ శ్యామ్ స్వరపరిచిన ఈ గీతానికి తమిళంలో రాజప్రియన్ సాహిత్యం అందించి, స్వయంగా ఆలపించాడు. తెలుగులో రాకేందు మౌళి సాహిత్యం అందించగా, వినాయక్ ఆలపించాడు. ఈ చిత్రాన్ని ఈ ఏడాది దీపావళి కానుకగా నవంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు.ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన టైటిల్ టీజర్ ప్రేక్షకులలో అంచనాలను భారీగా పెంచింది. “అతని నీచమైన స్వభావాన్ని దాచిపెట్టడానికి, అతని ప్రతిభను ప్రదర్శిస్తూనే ఉంటారు” అనే వాయిస్ ఓవర్‌తో ప్రారంభమైన టీజర్, ఇన్‌బరాజ్ అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా సూర్య పాత్రను పరిచయం చేసింది. “నేను జైల్లో పెట్టిన 900 మంది నేరగాళ్లలో నువ్వొకడివి” అంటూ సూర్య చెప్పే డైలాగ్ ఆయన పాత్ర ఎంత తీవ్రంగా ఉండబోతోందో తెలియజేసింది.గత ఏడాది డిసెంబర్‌లో పూజా కార్యక్రమాలతో ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభమైంది. మొదట ‘సూర్య 47’ అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్‌ను ప్రస్తావించారు. సూర్య, జిత్తు మాధవన్ కాంబినేషన్‌లో సినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచి దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.